Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 99487 49799

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

P.V.Narayana
☎ : (S) 0891-2515158
74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 110 విశాఖపట్నం, 06 ఫిబ్రవరి 2024 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

8 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు - టీడీపీ బహిష్కరణ..!

ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 8వ తేదీ వరకు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ రోజు గవర్నర్ ప్రసంగంతో ఏపీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. అనంతరం బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 8వ తేదీ వరకు సమావేశాలు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. బీఏసీ సమావేశాన్ని టీడీపీ బహిష్కరించింది. గవర్నర్ ప్రసంగం సమయంలోనే టీడీపీ సభ్యులు నినాదాలు చేసారు. గవర్నర్ తన ప్రసంగంలో ప్రస్తావించిన అంశాల పైన అభ్యంతరం వ్యక్తం చేసారు.

అసెంబ్లీలో గవర్నర్ స్పీచ్ లో మధ్యలోనే వెళ్లిపోయిన టీడీపీ సభ్యులు లాబీల్లోనూ నినాదాలు చేసారు. ఆ తరువాత బీఏసీ సమావేశాన్ని బహిష్కరించారు. స్పీకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అసెంబ్లీన నిర్వహణ పైన చర్చించారు. మంగళవారం గవర్నర్ ప్రసంగానికి ధన్య వాదాల తీర్మానం పైన చర్చించనున్నారు. చర్చ తరువాత ముఖ్యమంత్రి జగన్ సమాధానం ఇవ్వనున్నారు. ఆ సమయంలో ఈ అయిదేళ్ల కాలంలో రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమం - సామాజిక న్యాయం గురించి వివరం చనున్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ మాట అమలు చేసిన తీరును జగన్ వివరిస్తారని సమాచారం.

ఈ నెల 7న ప్రభుత్వం అసెంబ్లీలో ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. అసెంబ్లీలో ఆర్థిక మంత్రి బుగ్గన మూడు నెలల కాలానికి బడ్జెట్ ను ప్రతిపాదిస్తారు. మండలిలో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా బడ్జెట్ ను ప్రవేశ పెడతారు. 8వ తేదీన బడ్జెట్ పైన చర్చ ఆమోదం ఉండేలా బీఏసీలో నిర్ణయించారు. ఈ సారి ఎన్నికల ముందు ప్రవేశ పెడుతున్న బడ్జెట్ కావటంతో ఆకర్షణీయమైన నిర్ణయాలు ఉంటాయనే అంచనాలు

(మిగతా 2లో)

సీఎం జగన్ అర్జునుడు కాదు.. అక్రమార్జనుడు : చంద్రబాబు

చింతలపూడి: వైకాపా పాలనలో ఏ వర్గమూ సంతోషంగా లేదని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. సీఎం జగన్‌ను భరించే స్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని.. వైకాపాను సాగనంపేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఏలూరు జిల్లా చింతలపూడిలో నిర్వహించిన 'రా.. కదలిరా..' బహిరంగ సభలో ప్రసంగించిన ఆయన.. సీఎం జగన్‌పై విమర్శ నాస్త్రాలు సంధించారు. వైకాపా పాలన తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

"వైకాపా అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్లు దోపిడీ జరిగింది. సీఎం జగన్ రూ.12 లక్షల కోట్లు అప్పులు చేశారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. జగన్ అర్జునుడు కాదు.. అక్రమార్జనుడు. దేశ రాజకీయాల్లో ఇంత అక్రమంగా ఆర్జించే వారిని నేను చూడలేదు. రాష్ట్ర ప్రజలకు డబ్బులు కాదు.. దెబ్బల మీద దెబ్బలు ఇచ్చారు. మద్యం దోపిడీతో ఈ జగన్ జలగ.. జనం రక్తం తాగుతోంది. విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారు. రూ.64 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఆయన మళ్లీ జైలుకు వెళ్తే ఆ అప్పులన్నీ ప్రజలే కట్టాల్సి వస్తుంది. ఒక్క ఛాన్స్ అని చెప్పి ప్రజలను గోదావరిలో ముంచేశారు. వైకాపా పాలనలో ప్రజల సంపదంతా ఆవిరైంది.. అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చింది.

తెదేపా హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం పూర్తయ్యాయి. పట్టిసీమ ప్రాజెక్టు పనులు ఏడాదిలో పూర్తి చేశాం. ఈ ప్రాజెక్టు ద్వారా 120

(మిగతా 2లో)

విశాఖ టెస్టులో టీమిండియా విన్నర్

106 రన్స్ తో ఇంగ్లండ్ ఓటమి

హైదరాబాద్ లో ఎదురైన ఓటమికి టీమిండియా విశాఖలో ప్రతీకారం తీర్చుకుంది. ఇంగ్లండ్ తో ఇక్కడి ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో జరిగిన రెండో టెస్టులో టీమిండియా 106 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 399 పరుగుల లక్ష్యంతో నేడు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఇంగ్లండ్ చివరికి 292 పరుగులకు ఆలౌట్ అయింది.

ఇంగ్లండ్ బ్యాట్స్ మెన్ పోరాడినప్పటికీ, విశాఖ పిచ్ పై టీమిండియా బౌలర్ల నిరోధించలేకపోయారు. బుమ్రా 3, అశ్విన్ 3 వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించారు. ముఖేశ్ కుమార్ 1, కుల్దీప్ యాదవ్ 1, అక్షర్ పటేల్ 1 వికెట్ తీశారు.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్ లో

(మిగతా 2లో)

బస్సు ఆపి తనిఖీ చేసిన పోలీసులు

అనుమానాస్పదంగా కనిపించిన ఇద్దరు

అడ్డదారులు తొక్కాలంటే అనంతకోటి మార్గాలు అంటారు. ఇప్పుడు దీన్నే స్మగ్లర్లు బాగా వంట పట్టించుకున్నట్టు ఉన్నారు. ఒకవైపు గంజాయి స్మగ్లర్లు నేర్పరి రూపాల్లో సరిహద్దులో దాటిం చేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుంటే.. ఇప్పుడు బంగారం తరలించేందుకు వెలుగు లోకి వచ్చిన స్మగ్లర్ల ప్లాన్ భాకీలనే కంగు తినిపించింది. అనుమానం వచ్చి అంతా చెక్ చేసినా.. తొలుత ఎక్కడా కనిపించలేదు. చివ రకు జిన్ ప్యాంట్‌లో.. అది కూడా ఫ్లైట్‌లో ప్రయాణం కాదు ఏకంగా..

విశాఖ టాస్క్‌ఫోర్స్ పోలీసులు.. అక్ర మార్కుల భరతం పడుతున్నారు. ఇప్పటివరకు మత్తు వ్యవహారాలపై దృష్టి సారించి గంజాయి, మత్తు ఇంజక్షన్లు, టాబ్లెట్లు, సింథటిక్ డ్రగ్స్ పట్టుకుని కేసులు కూడా పెట్టారు. పదుల సంఖ్యలో నిందితులను జైలుకు కూడా పంపిం చారు. ఇప్పుడు లేటెస్టగా.. బంగారం స్మగ్లింగ్

(మిగతా 2లో)



రానున్న ఎన్నికల్లో బ్రాహ్మణులకు టికెట్ ఇవ్వకుంటే ఓడిస్తాం : జివియల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బ్రాహ్మణులకు టికెట్ ఇవ్వని పార్టీలను ఓడించాలని బ్రాహ్మణా సంఘాల నాయకులూ పిలుపునిచ్చారు. ఆదివారం విశాఖనగరం లోని బ్రాహ్మణ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో బ్రాహ్మణుల ఆదికృత కోసం విప్రోత్సవం సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిపురం ట్రాణంరాజు కూడలి నుంచి శోభాయాత్రగా పివి నర్సింహారావు కూడలి వరకూ వెళ్లి ఆయనకు నివాళి అర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా సభ వేదిక గురజాడ కళాక్షేత్రం కు చేరుకున్నారు.

ఈ శోభా యాత్రలో ముందుగా మంగళ వాయిద్యాలతో వేదపండితులు, అధ్యాపకులు, విద్యార్థులు, అర్చక, పురోహితులు బైక్ ర్యాలీలు, గా చేరుకున్నారు.

ఈ సందర్భంగా విప్రోత్సవ కమిటీ కన్వీనర్ పివి నారాయణ, వివిధ బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన బ్రాహ్మణులూ విశాఖ జనాభా లో 10 శాతం మంది బ్రాహ్మణులూ ఉన్నారని, నగరం అన్ని పరిధిల్లో విస్తరించి ఉన్న బ్రాహ్మణులకు రాజకీయ పార్టీలు ప్రాధాన్యత ఇచ్చి తీరాలని డిమాండ్ చేసారు.

ఎన్నికల్లో బ్రాహ్మణులకు టికెట్లు ఇవ్వని రాజకీయ పార్టీలను ఓడించాలని ఖరాఖండిగా తేల్చి చెప్పాయి. మెం ఏ రాజకీయ పార్టీకి

(మిగతా 2లో)

ఏపీ విద్యావ్యవస్థవిద్యారంగానికి అందిస్తున్న ప్రోత్సాహం సత్ఫలితాలను అందిస్తోంది

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ విద్య వ్యవస్థ పయనిస్తోందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం పౌర గ్రంధాలయంలో నాన్ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో 'ప్రగతి బాటలో రాష్ట్ర విద్య వ్యవస్థ' అంశంపై చర్చాగోష్ఠి నిర్వహించారు. ఈ సందర్భంగా సభా ద్యక్షులు అంబేద్కర్ విశ్వవిద్యాలయం(శ్రీకాకుళం) పూర్వ వీసీ ఆచార్య హెచ్ లజపతి రాయ్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించే విధంగా పాఠశాల స్థాయి నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రపంచ స్థాయి సామర్థ్యాలను అందిపుచ్చుకునే విధంగా అందరికీ వనరులు, అవకాశాలను, నాణ్యమైన విద్య వ్యవస్థలను అందుబాటులో ఉంచారన్నారు.

కార్యక్రమంలో ఆదికవి నన్నయ మాజీ వీసీ ఆచార్య ఎం.జగన్నాథ రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చిన్న వయసులో ఎంతో గొప్ప విజన్ కలిగిన నాయకుడిగా నిలుస్తారన్నారు. ప్రతీ విద్యార్థికి అవకాశాలు కల్పించాలని, పాఠశాలలో డిజిటల్ బోధన, డిజిటల్ కంటెంట్ అదించడం, మద్యాహ్న భోజనం ఫలితంగా డ్రాపవుట్స్ తగ్గించడం జరుగుతోందన్నారు. క్వాలిటీ ఎడ్యుకేషన్ నేడు అందుబాటులో ఉంచారన్నారు.

ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీరామ మూర్తి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి మానవ వనరులు ఎంతో కీలకమని చెప్పారు. జర్మనీ, జపాన్ దేశాలు తమ దేశ యువతను ఉన్నత, సాంకేతిక విద్యపంతులుగా తీర్చిదిద్ది మెరుగైన ప్రగతిని సాధించాయని, ఇదే తరహాలో నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి దృక్పథం, పనితీరు మానవ వనరుల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో విద్య రంగంలో కేటాయింపులు 33 శాతానికి పైగా పెంచారన్నారు. రానున్న కాలంలో ఏపీ యువత

(మిగతా 2లో)

విడివికె ఉత్పత్తులతో మెరుగైన జీవనోపాధి

పాడేరు, (విశాఖ సమాచారమ్): షన్ ధన్ వికాస కేంద్రాలతో గిరిజన మహిళలకు జీవనోపాదులు మెరుగు పడతాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక జిసిసి కార్యాలయం ఎదురుగా విస్తర్ల తయారీ విడివికె నుం ఐటిడి ఏ పిఒ వి.అభిషేక్,డి.ఆర్.డి. ఏ .పి.డి. వి. మురళి తో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడివికె ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విడివికె ఏర్పాటుతో 20 గిరిజన కుటుంబాలకు ఉపాధి మెరుగుపడుతుందన్నారు. విడివికెలకు అడ్డాకుల సేకరణ, చెల్లింపులపై అడిగి తెలుసుకున్నారు. షన్ ధన్ వికాస కేంద్రాలను సక్రమంగా నిర్వహించి అర్హికంగా అభివృద్ధి చెందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, పాడేరు వి.డి. వి.కె. సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అన్ని సదుపాయాలతో అందించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): నేడు టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగంగా ఉదా కార్యాలయంలో టిడ్కో ఇంజనీరింగ్ కాంట్రాక్టింగ్ ఏజన్సీ ప్రతినిధులకు నిర్వహించే అత్యున్నత స్థాయి సమీక్షా సమావేశములో పాల్గొనడం జరిగింది.ఈ సమీక్షా సమావేశములో టిడ్కో సూపరింటెన్డెంగ్ ఇంజనీర్ డి.నరసింహమూర్తి ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం జిలాకుళం జిల్లాలో జరుగుతున్నటువంటి, టిడ్కో హౌసింగ్ ప్రాజెక్ట్ (హౌసింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) యొక్క పనుల పురోగతి పై సంభందిత ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బందితో కలిసి సంయుక్తంగా చర్చించడంతో పాటుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీతకాల వ్యవధిలోపల ఇళ్ళ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విధముగా సమిష్ట కృషి చేయాలని అధికారులకు టాటా, సెంఘన్, వెల్కో,రఘురాం,యం ఎస్ ఆర్ ద్వారకా,యల్ అండ్ టి ఇంధజజ్ మెహతా,ది ఈ సి ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు ఎన్.ఎస్.ఇంజనీరింగ్ ఏజెన్సీస్ వారికి తెలియజేయటం జరిగింది.ఫిబ్రవరి 11 న ప్రారంభం చేయబోయే విజయనగరం జిల్లాలో సానియానగర్ లో 1088 సారిపల్లి 640 గృహాలు, మన్యం జిల్లా సాలూరు లో 1056 గృహాలు, విశాఖపట్నం జిల్లాలో కొమ్మాదిలో 336 గృహాలు, అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో 1344 అముదాలవలస 380 గృహాలు మొత్తము మీద 4844 గృహాలకు సంబందించి టిడ్కో ఇంజనీరింగ్ అధికారులను మరియు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.గృహ ప్రవేశాలు జరిగే ప్రాంతాలో ఎలక్ట్రికల్ పవర్ సప్లై పనులు త్వరిగతిన పూర్తి చేసే విధముగా సహకరించాలని ఎస్.ఈ. మహేంద్ర నాథ్ రెడ్డి గారితో మాట్లాడటం జరిగింది.ఇప్పటికే రాష్టంలో అన్ని సదుపాయాలతో తొంబై అయిదు వేలు గృహాలు అందిచడం జరిగిందని తెలియజేస్తూ అన్ని ప్రాజెక్ట్ ప్రాంతాలలో హౌసింగ్ మురుగు నీటి పథ్ది (ఎస్ టి.పి) ఇన్ఫ్రాస్ట్రక్చర్ (రోడ్లు మంచినీటి డ్రైనేజి ఎలక్ట్రికల్) అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులు కు అందించాలి అని అధికారులు కు ఆదేశించడమైనది.అదే విధముగా లబ్ధిదారులకు రుణాల మంజూరు కల్పించి నేడు చాలా ప్రాంతాలలో లబ్ధిదారులకు ఇచ్చిన రుణాలు ఎన్.పి.ఏ.ల గా మారుతున్నాయి అని ఈ విషయములో యూ.సి.డి మరియు మెప్మా డిపార్ట్మెంట్ అధికారులు టిడ్కో అధికారులు కలిసి సమన్వయముతో పనిచేయాలని ప్రభుత్వ లక్ష్యాలను సాధించాలని సూచించడం జరిగింది.పైన తెలిపిన ఈ కార్యక్రమంలో టిడ్కో సూపరింటెన్డెంగ్ ఇంజనీర్స్ డి.నరసింహా మూర్తి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమతి.జ్యోతి ,డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీరు మూర్తి శశిధర్ శ్రీమతి.ఉమా మహేశ్వరి రాజేష్ చంద్ర , శ్రీమతి.సంధ్య, సహాయక ఇంజనీర్స్ విమెన్ ఎంపవర్మెంట్ స్పెషలిస్ట్ , సి.ఎల్.టి.సి సభ్యులు, అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్స్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాంగం

మంగళవారం 06-02-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం , హేమంత ఋతువు
పుష్య మాసం

తిథి : బ. ఏకాదశి ప. 08.03
నక్షత్రం : మూల రా. 03.40
వర్జ్యం : ఉ. 11.52 ల 01.26

ఏపీ ముఖ్యమంత్రికి విశాఖ శారదాపీఠం ఆహ్వానం

తాడేపల్లి, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలో విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామి సోమవారం కలిశారు. ఫిబ్రవరి 15వ తేదీ నుండి ప్రారంభం కానున్న విశాఖ శారదాపీఠం వార్షికోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసారు. 19తేదీ వరకు వార్షికోత్సవ వేడుకలు ఉంటాయని, ఆ సమయంలో పీఠానికి వచ్చి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు అందుకోవాల్సిందిగా కోరారు. ఉత్సవాలలో భాగంగా మహా రుద్ర సహిత రాజశ్యామల యాగం నిర్వహిస్తున్నామని, యాగంలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని సూచించారు. రాజశ్యామల అమ్మవారి ప్రసాదాన్ని స్వాత్మానందేంద్ర స్వామి సీఎం చేతికి అందించారు.

మహిళాభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహిళాభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కొనియాడారు. ఈ మేరకు సోమవారం ఎస్సీ రాజా కాలేజి గ్రౌండ్, ఎంవీపి కాలనీలో జగనన్న ప్రభుత్వం ద్వాక్రా సంఘాల అక్కచెల్లెమ్మలకు అందిస్తున్న వైఎస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. తొలుతగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి అనంతరము ముఖ్యమంత్రి గౌరవనీయులు వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంవిపి మాట్లాడుతూ ఈ ఆసరా పథకం కింద 28వేల103 మందికి కోట్ల15,38,33,118 లబ్ధిదారులకు రూ. మొత్తాన్ని వారి భాతాల్లో వేశారన్నారు. మహిళాభివృద్ధికి సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎన్న సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని వెల్లడించారు. మహిళా సంక్షేమమే ధ్యేయంగా దేశంలో పని చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనేనని పేర్కొన్నారు. మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి, విద్య ఆరోగ్యం పేద ప్రజలకు అందాలనే లక్ష్యంతో జగన్ పనిచేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డిని, తూర్పులో ఎంవిపి సత్యనారాయణని గెలిపించుకోవాలని మహిళలకు సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.

కార్యక్రమానికి వచ్చిన మహిళలు, ప్రజల సౌకర్యార్థం ఎంవీపీ తన సొంత నిధులతో మధ్యాహ్న భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు గోపాలపురం పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు, తూర్పు ఎన్నికల నియోజకవర్గం పరిశీలకులు మొల్లి అప్పారావు, వైసిపి నగర యువజన విభాగం అధ్యక్షులు ఆళ్ల శివ గణేష్, నగర మహిళా అధ్యక్షురాలు కృపా జ్యోతి, బోని శివరామకృష్ణ, చొక్కర శేఖర రావు, బోండా శ్రీనివాస్, బాషా, తూర్పు పలువార్డుల కార్పొరేటర్లు వార్డు వైసిపి ఇన్చార్జిలు అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్పొరేషన్ డైరెక్టర్లు,జిపీఎంసీ అధికారులు, పోలీస్ సిబ్బంది వార్డులకు సంబందించి వార్డు కార్పొరేటర్లు, మండల కమిటీ ప్రెసిడెంట్స్, వార్డు అధ్యక్షులు, క్లస్టర్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, సీనియర్ నాయకులు, యువత, సోషల్ మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తు తిరస్కరణకు గల కారణాలు తెలపాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో వచ్చిన, దరఖాస్తులలో తిరస్కరించిన వాటికి గల కారణాలను అర్జీజిదారునకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగంగా చేయాలన్నారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాన్వి, డిఆర్ఓ బి. దయానిధి డిఆర్డిఎ పిడి శచీదేవి స్పందన అర్జీలను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 380 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమంలో వచ్చిన, దరఖాస్తులలో తిరస్కరించిన వాటికి గల కారణాలను అర్జీజిదారునకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగంగా చేయాలన్నారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాన్వి, డిఆర్ఓ బి. దయానిధి డిఆర్డిఎ పిడి శచీదేవి స్పందన అర్జీలను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 380 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

8 వరకు ఏపీ అసెంబ్లీ సమావేశాలు - టీడీపీ బహిష్కరణ..!

ఉన్నాయి. బడ్జెట్ పైన చర్చ తరువాత సీఎం జగన్ కీలక ప్రసంగం ఉంటుందని సమాచారం. ప్రస్తుత ప్రభుత్వంలో ఇవి చివరి సమావేశాలు కావటంతో..చివరి రోజున ముఖ్యమంత్రి తన పాలన గురించి వివరిస్తూ..ఎన్నికల వేళ ప్రజలకు కీలక సందేశం ఇవ్వనున్నారు. దీంతో, జగన్ చేసే ప్రసంగంలో ఏ అంశాలను ప్రస్తావిస్తారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

సీఎం జగన్ అర్హుడు కాదు.. అక్రమార్జనుడు : చంద్రబాబు

టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాకు ఇచ్చాం. పోలవరం ద్వారా నదులు అనుసంధానించి ప్రతి ఎకరాకు నీళ్లిస్తాం. కేంద్రం సాయం తీసుకొని పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు నిరిస్తాం. అక్వా, పామాయిల్ రైతులకు ప్రోత్సాహకాలు అందించి ఆదుకుంటాం. యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనేదే నా ఆకాంక్ష. ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. నిరుద్యోగులకు భృతి అందజేసి ఆదుకుంటాం. యువతను ప్రపంచంతో అనుసంధానం చేసే బాధ్యత నేను తీసుకుంటా. నేను ప్రజలతోనే ఉంటా.. ప్రజల కోసమే పోరాడుతా.. రాష్ట్రంలో మళ్లీ వెలుగులు నింపే శక్తి మనకే ఉంది. తెదేపా-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బటన్ నొక్కి జగన్‌ను ఇంటికి పంపాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

విశాఖ టెస్టులో టీమిండియా విన్నర్

జాక్ క్రాలే 73, బెన్ ఫోక్స్ 36, టామ్ హార్ట్ లే 36, బెన్ డకెట్ 28, రెహాన్ అహ్మద్ 23, జానీ బెయిర్‌స్టో 26 పరుగులు చేశారు. నేడు నాలుగో రోజు లంచ్ తర్వాత టామ్ హార్ట్ లేను బుమ్రా బౌల్డ్ చేయడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ కు తెరపడింది.

ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన టీమిండియా బ్యాటింగ్ ఎంచుకుంది. యశస్వి జైస్వాల్ (209) అద్భుత డబుల్ సెంచరీ సాయంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్ లో 396 పరుగులు చేసింది. ఆ తర్వాత ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ లో 253 పరుగులకే ఆలౌటై టీమిండియాకు కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సమర్పించుకుంది.

అనంతరం, శుబ్ మన్ గిల్ (104) సమయోచిత సెంచరీ సాధించగా, టీమిండియా రెండో ఇన్నింగ్స్ లో 255 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో విజయంతో టీమిండియా 5 టెస్టుల సిరీస్ ను 1-1తో సమం చేసింది. ఇరు జట్ల మధ్య మూడో టెస్టు ఫిబ్రవరి 15 నుంచి రాజ్ కోట్ లో జరగనుంది.

బస్సు ఆపి తనిఖీ చేసిన పోలీసులు

గుట్టు విప్పారు. గుట్టుచప్పుడు కాకుండా రోడ్డు మార్గంలో తరలిస్తున్న బంగారం బిస్కెట్లను పట్టుకున్నారు. విశాఖ సీసీగా అడిషనల్ డీజి రవిశంకర్ అయ్యనార్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత.. కీలక పాయింట్లపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్మెంట్‌ను ముమ్మరం చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులను స్వీడన్ చేశారు. దీంతో ఈ మధ్యకాలంలో అర్టీసీ బస్సులో సైతం తరలిస్తున్న గంజాయి వ్యవహారాలను వెలుగులోకి తీసుకొచ్చారు పోలీసులు. ఇవుడు తాజాగా బంగారం స్మగ్లింగ్ గుట్టు విప్పారు. గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న బంగారాన్ని పట్టుకున్నారు విశాఖ టాస్క్‌ఫోర్స్ పోలీసులు. 815 గ్రాముల ఏడు బంగారం బిస్కెట్లను సీజ్ చేశారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.

జీన్ ప్యాంట్‌లో అలా..!

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్ఫోర్స్మెంట్ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులకు కీలక సమాచారం అందింది. దీంతో స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీ నాగేంద్రుడు.. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనాథరావుకు అలెర్ట్ చేశారు. వెంటనే స్పెషల్ టీంతో రంగాల్లోకి దిగిన టాస్క్‌ఫోర్స్.. ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధి భీమిలి క్రాస్‌రోడ్డు వద్ద తనిఖీలు చేశారు. ఒడిస్సా వైపు నుంచి వస్తున్న ఓ బస్సులో తనిఖీ చేసినవారికి ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెప్పున్నారు. అనుమానంతో అంతా వెతికారు. వాళ్ల బ్యాగేజిని చెక్ చేశారు. కానీ ఎక్కడా ఏమీ లభించలేదు. చివరికి మరోసారి తనిఖీల్లో భాగంగా.. ధరించిన డ్రెస్సులు చెక్ చేశారు. దీంతో జీన్ ప్యాంట్‌లో వెనుక వైపు ఏదో గట్టిగా తగిలినట్టు అనిపించింది. ప్రశ్నిస్తే నీళ్లు నమిలారు. వాళ్లని పట్టుకుని.. జీన్ ప్యాంట్ లోపల చెక్ చేస్తే.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఏడు బంగారం బిస్కెట్లు బయటపడ్డాయి. బంగారంతో పాటు రెండు వేల నగదు, సిల్వర్ బ్రాస్లెట్లు, రెండు మొబైల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుంచి విశాఖ మీదుగా వెళ్తున్న బస్సులో ఇచ్చాపురం నుంచి గుంటూరు వెళ్తున్నట్టు పోలీసులు సమాచారాన్ని సేకరించారు. దీపక్ అక్షయ్ అనే ఇద్దరు నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును ఆనందపురం పోలీసులకు అప్పగించారు. ఇద్దరినీ విచారిస్తున్నారు పోలీసులు.

రానున్న ఎన్నికల్లో బ్రాహ్మణులకు టికెట్ ఇవ్వకుంటే ఓడిస్తాం : జివియల్

అనుకూలం కాదని, అలాగే వ్యతిరేకం కాదని ప్రకటించాయి. గత కొన్నేళ్లుగా చట్ట సభల్లో పార్టీలు బ్రాహ్మణులకు టికెట్లు ఇవ్వలేదని, ఈ వ్యాయం ఏ ఒక్క పార్టీ కూడా బ్రాహ్మణులను పరిగణన లోకి తీసుకోలేదని మండిపడ్డారు.

ఈ సభ కోసం కేవలం విశాఖ నగరం నుంచే కాకా, వివిధ జిల్లాల నుంచి, రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహ రావు, మాట్లాడుతూ బ్రాహ్మణులు కూడా బల ప్రదర్శన చేయనిదే ఎవ్వరూ గుర్తింపు ఇవ్వరన్నారు. గట్టిగా. అరిచి గగ్గోలు పెట్టనిదే రాజకీయ పార్టీలు గుర్తించవు అన్నారు.

బలాన్ని చాట వలసిన చోట కచ్చితంగా ప్రదర్శన చేయాల్సిందే అన్నారు. తగిన గౌరవం లేని చోట కచ్చితంగా పోరాటం చేయాలన్నారు.

గల్లి నుంచి ఢిల్లీ వరకూ బ్రాహ్మణ వాక్కు ప్రతిచట్ట సభలో వినిపించే వరకూ పోరాడదాం అని పిలుపునిచ్చారు. పోటీ తత్వాన్ని పెంపొందించుకుని, ఎన్నికల్లో గెలుపు కోసం పోరాటం చేయడానికి వెనుక అడుగు వెయ్య వద్దని పిలుపు నిచ్చారు.

యువ నాయకులూ ద్రోణంరాజు శ్రీవత్సవ మాట్లాడుతూ భారత ప్రధాని కి అత్యంత సన్నిహితులు గా ఉన్న రాజ్య సభ సభ్యులు జివిఎల్ నరసింహరావు లాంటి పెద్దలు విశాఖలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడం ఉత్తరాంధ్రా ప్రాంతానికి మంచి భవిష్యత్ లభిస్తుందన్నారు.

గతంలో జాతీయ స్థాయి లో ఉన్నత హోదాల్లో ఎందరో బ్రాహ్మణులు ఉన్నారని, నేడు ఆ సంఖ్య తక్కువగా ఉందన్నారు. రానున్న కాలంలో. రాజకీయ ప్రతికు అతీతంగా అందరం కలిసి అడుగు వేద్దాం అన్నారు.

మహిళా ప్రతినిధి సుహాసిని ఆనంద్ మాట్లాడుతూ. అన్ని సంఘాలు, శాఖల లోని అందరినీ కలుపుకుంటూ వెళ్లాలుకు ఈ వేదిక నిర్వహణ ఒక శుభ పరిణామం అన్నారు. ఈ రోజు జరిగిన ఉత్సవం ఈ సమావేశం ద్వారా బ్రహ్మోత్సవం గా మారిందన్నారు.

నిర్వాహక కమిటీ ప్రతినిధులు కార్యనిర్వాహక చైర్మన్ కావూరి చరణ్ కుమార్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, సంఘాలకు అతీతంగా అందరినీ ఒక కుటుంబంగా చేయడం కోసం ఈ సభ ఏర్పాటు చేశామన్నారు.

కార్యక్రమంలో సంస్కృత, ఆంధ్ర పండితులు వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సీతంరాజు సుధాకర్, విశాఖాంత ఏ ఏ ఎస్ అధికారిణి వైవీ అనురాధ, కే జి హెచ్ ఉప సూపరింటెండెంట్ డా. రాధాకృష్ణ, ప్రముఖ న్యాయవాది కెవి రామ మూర్తి, నిర్వాహక కమిటీ ప్రతినిధులు ప్రముఖ న్యాయవాది కె, నరసింహ మూర్తి, కార్మిక నాయకులూ వివి వామన రావు, శ్రీరంగం దివాకర్, ఆకెళ్ళ రమణమూర్తి, నండూరి సుబ్రహ్మణ్యం, కె. రామభద్రుడు, నూకల సూర్య ప్రకాష్, సునీల్ మహంతి, హనుమంత్ రావు, కొత్తలంక మురళి కృష్ణ, పూడిపెద్ది శర్మ డా. ఎల్ సుబ్రహ్మణ్యం, వేదుల శివ ప్రసాద్, ప్రముఖ బ్రాహ్మణ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో ఏపీ విద్యావ్యవస్థవిద్యారంగానికి అందిస్తున్న ప్రోత్సాహం సత్ఫలితాలను అందిస్తోంది

ప్రపంచలోనే నెంబర్ 1గా నిలుస్తారన్నారు.

ఏయూ విద్యవిభాగాధిపతి ఆచార్య టి.పారాన్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో చేస్తున్న సంస్కరణలు ఫలితంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అణగారిన వర్గాల పిల్లలు పాఠశాల బాట పడుతున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా విద్యను ఆస్వాగాప్రతీ కుటుంబానికి అందించే దిశగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ప్రపంచ మేధావులుగా ఏపీ విద్యార్థులు నిలవాలనేది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని అన్నారు. ఈ దిశగా జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యకానుక, జగనన్న గోరుముద్ద వంటి పథకాలను కోట్ల రూపాయలు ఖర్చుచేసి ప్రతీ చిన్నారికి విద్యను, పోషకాహారాన్ని అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా కొంతమంది అవాస్తవాలను ప్రచారం చేయాలని చూడటం సరికాదన్నారు. విద్యతోనే అణగారిన వర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన మాటను రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు ఆచరణలో చేసి చూపుతున్నారన్నారు.

ఏయూ కామర్స్ మేనేజ్మెంట్ విభాగం విశ్రాంత ఆచార్యులు పి.విశ్వనాథం మాట్లాడుతూ దేశంలో అత్యధిక అక్షరాస్యత కలిగిన రాష్ట్రంలో ఏపీ నిలుస్తోందన్నారు. క్వాలిటేటివ్ విధానంలో ఏపీ విద్య రంగాన్ని అభివృద్ధి చేస్తున్న విధానాన్ని వివరించారు. విద్యార్థుల్లో నాలెడ్జ్, స్కిల్స్, ఆప్టిట్యూట్యు పెంపొదించడం లక్ష్యంగా జరుగుతున్న కృషిని, ముఖ్యమంత్రి విద్య రంగంలపట్ల చూపుతున్న శ్రద్ధను ప్రశంసించారు.

ఏయూ కామర్స్ మేనేజ్మెంట్ విభాగం విశ్రాంత ఆచార్యులు సి.హెచ్.సూర్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రం విద్య రంగంలో సాధిస్తున్న ప్రగతి శ్లాఘనీయమన్నారు.21వ శతాబ్దంలో శరవేగంగా మార్పులు జరుగుతున్నాయని, పీటిని అనుగుణంగా రాష్ట్రంలో యువతను సన్నద్ధం చేసే విద్య వ్యవస్థను నేడు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలలో అక్షరాస్యత శాతం పెరుగుతోందన్నారు. నూతన విధానాలలో బోధన, విద్యకు సౌన్నుణ్యం జోడిస్తూ ప్రతీ విద్యార్థి మెరుగైన ఉద్యోగాలు సాధించే విధంగా నేటి విద్య వ్యవస్థను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు.

బివికె కళాశాల రిటైర్డ్ లెక్చరర్ సి.వెంకట రావు మాట్లాడుతూ కేవలం ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉన్న ఐబి విద్యను నేడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైతం అందుబాటులోకి తేవాలనే ఆలోచన విప్లవాత్మక మార్పులకు నాందిగా నిలుస్తుందన్నారు.ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ రాష్ట్రంలో చిన్నారులను అంతర్జాతీయంగా అవకాశాలు అందుకునే దిశగా చేస్తున్న కృషి నిరుపమానమన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయనన్ని సంస్కరణలను ఏపీ ప్రభుత్వం చేసి చూపిందన్నారు.

విశాఖ సమాచారమ్

మంగళవారం 06-02-2024

పంచకట్టు ఉత్తరీయం గురించి

ఉత్తరీయం- సద్ బ్రాహ్మణ లక్షణం- సంపూర్ణ వివరణ:

పురుషులకు సంబంధించి వేదం ఒక మాట చెప్పింది ఇలా:ది '**వికచ్ఛః అనుత్తరీయశ్చ, నగ్నశ్చావప్రత్ర ఏవచ'**- గోచీ పోయకుండా కేవలం బట్టను చుట్టు మాత్రమే తిప్పి కట్టినవాడు దిగంబరుడే అవుతాడు.

బట్ట గోచీ పోయాలి. వెనక్కి తీసి కుచ్చిళ్ళు పోసి గోచీ వెనక్కి దోపుకోవాలి. దానిని '**కచ్ఛము**' అంటారు. '**వికచ్ఛః**'- గోచీ పెట్టుకోలేదు అనుత్తరీయశ్చ-పైన ఉత్తరీయం లేదు.

ఉత్తరీయం ఒక్కటే వేసుకుంటారు. గోచీపోసి పంచె కట్టుకోవాలి. ఎడమ భుజం మీద ఉత్తరీయం ఉంటే వాడు భార్యా సహితుడు, మంగళప్రదుడు అని గుర్తు. కుడి భుజంమీద ఉత్తరీయం వేసుకుంటే భార్య చనిపోయింది అని గుర్తు. యజ్ఞయాగాది క్రతువులకు పనికి రాడు అని గుర్తు. అసలు ఉత్తరీయం వేసుకోకపోతే పూజకు అర్హుడు కాదు అని గుర్తు. కాబట్టి ఉత్తరీయం లేకుండా ఉండకూడదు.

కావ్యాలలో, పురాణాలలో 'భుజం మీద ఉత్తరీయంతో స్వాగతం పలికాడు' అని ఉంటుంది. అప్పుడే పెద్దలు మాట్లాడతారు. కాబట్టి ఉత్తరీయం ఉండాలి.

దేవుడు అనుగ్రహించాలీ అంటే నువ్వు మంగళప్రదుడివై అయి ఉండాలి. ఉత్తరీయం వేసుకుని ఉండాలి.

'అనుత్తరీయశ్చ, నగ్నశ్చ' "వాడు బట్టలు లేకుండా పూజ చేశాడు" అని గుర్తు. 'అవప్రత్రవచ'మళ్ళీ నొక్కి చెప్పింది వేదం. వాడు నగ్నంగాఉన్నాడు.

'నగ్నము'అన్నమాటకు అర్థం అంటే దిక్కులు కప్పని వాడై ఉన్నాడు. ఒక చుట్టు చుట్టి కట్టాడనుకోండి పూజకు పనికి రాడు. గోచీపోసి కట్టే కూర్చోవాలి.

అందుకే వేదం చదువుకున్న పెద్దలు..వాళ్ళు భోజనం చేస్తుంటే "కనీసం అంగవస్త్రం" అంటారు 'చిన్న గుడ్డ అయినా సరే గోచీ పోసుకుని' కూర్చుని భోజనం చేస్తారు తప్ప అసలు వికచ్ఛంగా భోజనం చేయరు. వికచ్ఛంగా పూజ దగ్గరికి వెళ్ళరు. దేవాలయంలో అంతరాలయ ప్రవేశం చేయరు. అలా పంచె కట్టుకునేటప్పుడు ఆ పంచెకి కానీ, ఉత్తరీయానికి కానీ అంచు ఉండాలి. 'అంచు లేని బట్ట కట్టాడు' అంటే "అమంగళ ప్రదుడు" అని గుర్తు.

'అవతలి వాడు పదికాలాలు బ్రతకాలి' అని కోరుకుంటే అంచు ఉన్న బట్టలు తీసుకువచ్చి పెట్టాలి. ఒక ప్యాంటు గుడ్డ నేను పెట్టాను అనుకోండి, దానికి అంచు ఉండదు కదా !

అందుకే "పీటలమీద అల్లుడికి పెట్టాలి" అంటే 'నీకు కోటు కుట్టించాలి' అని మోజు ఉంటే బయట కుట్టించు. పీటల మీద కూర్చున్నాడు భగవత్ కార్యంలో. ఆయుఃకారకం నువ్వు ఇచ్చేది. నువ్వు ఉత్తరీయం వేసుకోవాలి. ఉత్తరీయం లేకుండా బట్టలు పెట్ట కూడదు. ఉత్తరీయం లేకుండా బట్టలు పుచ్చుకోకూడదు. అంచు ఉన్న బట్టలు పెట్టాలి. అందుకే ఇప్పటికీ మనవాళ్ళు పంచెల చాపు పెడతారు.

'పరమమంగళప్రదుడు' అనడానికి గుర్తు అంచు ఉన్న బట్ట గోచీ పోసుకుని కట్టుకుని ఉత్తరీయం వేసుకుని ఉంటే పరమ మంగళ ప్రదుడు. శౌచంతో ఉన్నాడు అని గుర్తు.

పూజ దగ్గరికి వెళితే లాల్చీ, బనియను కూడా పనికిరావు. తీసేసి ఉత్తరీయం కప్పుకుని గోచీ పోసి పంచె కట్టుకుని కూర్చుని పూజ చేయాలి.

'గోచీ ఎంత బాగా పోయాలి. అంచు ఎంత బాగా మడత పెట్టాలి' సంబంధం లేదు. ఒక అంచు తీసి నీకు వచ్చినట్లు దోపుకుంటే చాలు కచ్చ ఉన్నట్లే. కాబట్టి పురుషుడికి పూజ చేసేటప్పుడు వస్త్ర ధారణ యందు అటువంటి నియమము ఉన్నది.

అదేం పెద్ద విశేషమా? అదేం బ్రహ్మ విద్యేం కాదు. పూజలో ఎప్పుడూ గోచీపోసి పంచె కట్టుకుని ఉత్తరీయం వేసుకుని పురుషుడు పూజ చేయవలసి ఉంటుంది.

ఫిబ్రవరి 9 న డివార్మింగ్ డే

నులిపురుగులను పూర్తిగా నిర్మూలించాలి

విజయనగరం: పిల్లల్లో రక్తహీనత, వివిధ రకాల అనారోగ్యానికి కారణ మవుతున్న నులిపురుగులను నిర్మూలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. ఈ నెల 9 జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా, పిల్లలందరిచేతా ఒకేరోజు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా మ్రింగించాలని సూచించారు. ఒక సంవత్సరం వయసు నుంచి 19 ఏళ్ల వయసు వరకూ అందరిచేతా ఈ మాత్రలను వైద్యులు సూచించిన డోసుల మేరకు మ్రింగించాలని చెప్పారు. అంతకుముందే నులిపురుగులు వల్ల కలిగే అనర్థాలపై ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు.

జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవంపై కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలందరి చేతా ఆరోజు మధ్యాహ్నం భోజనం తరువాత ఒకేసారి ఈ మాత్రలను మ్రింగించాలని సూచించారు. చిన్నపిల్లలకోసం ముందుగానే మాత్రలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో సుమారు 1 నుంచి 19 ఏళ్ల మధ్య సుమారు 3,58,067 మంది ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వీరికోసం 3,80,986 మాత్రలను సిద్ధం చేసి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయితీ అధికారి, జిల్లా పరిషత్ సిఇఓ, డిఇఓ, డివిఇఓ, ఆర్ఐఓ, ఐసిడిఎస్ పిడి, డిఆర్డిఎ పిడి, డిపిఆర్ఓ, డిసిహెచ్ఎస్, వివిధ సంక్షేమ శాఖల అధికారులు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులతోపాటు మహిళా సంఘాల సభ్యులకు కూడా ఈ మాత్రల వినియోగంపై ముందుగానే అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్డి అనిత, డిఎంఅండ్‌హెచ్ డాక్టర్ ఎస్.భాస్కరావు, డిఇఓ లింగేశ్వరరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంకు 277 వినతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి, అక్కడ అందే వినతుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జున జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంగతిని ఆయన గుర్తుచేశారు.

జిల్లా కలెక్టర్ అధ్యక్షతన స్థానిక కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం సోమవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, జివిఎంసి, పోలీస్ శాఖల అధికారులతో కలిసి అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి మొత్తం 277 విజ్ఞప్తులు అందాయి. అందులో జివిఎంసికి 91, రెవిన్యూకి 81, పోలీస్ శాఖకు 23, ఇతర శాఖలకు చెందిన 82 అర్జీలు ఉన్నాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై పలు సూచనలను, మార్గదర్శకాలను జిల్లా అధికారులకు జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి త్వరితగతిన అర్జీలను పరిష్కరించాలని కోరారు.

జిల్లా స్థాయి కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఉందో, అంతే ప్రాధాన్యతను డివిజన్, మండల స్థాయి కార్యక్రమాలకు నివ్వాలని పేర్కొన్నారు. అన్ని స్థాయిల్లో జరిగే జెకెసిలకు జిల్లా స్థాయి అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రజల నుంచి వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారంతో పాటు, అర్జీదారు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని వివరించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, డీఆర్వో కె.మోహన్ కుమార్, అర్డీవో హుస్సేన్ సాహెబ్, జీవీఎంసీ, పోలీసు,ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం,అభివృద్ధితో కంకణం కట్టిన తురువోలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని తురువోలు గ్రామంలో డిప్యూటీ సియం బూడి ముత్యాలనాయుడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్థులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మాడుగుల నియోజకవర్గ వ్యాప్తం ఇదే గడప గడపకు చివరి కార్యక్రమం కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామస్థులు అవ్వా తాతలను హక్కున చేర్చుకుని ఆప్యాయంగా పలకరించారు. గ్రామంలో గడప గడపకు సంబరాలు చేసుకుంటూ ముందుకు సాగారు. ముక్త కంఠం తో వైసిపి సంక్షేమ పథకాల అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యేక , వరోక్ష ప్రజయోజనంతో వందలాది గ్రామ ప్రజానీకానికి 26,14,90,874/- కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది, అభివృద్ధి పనుల నిమిత్తం 93,24,000/- కోట్ల రూపాయల గ్రామానికి ఖర్చు చేశామని మంత్రి తెలిపారు. అనంతరం నిర్మాణం పూర్తి చేసుకున్న పలు రోడ్ల శిలఫలకాలను ఆవిష్కరించారు.

భారతరత్న అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

గ్రామంలో నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని, అవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మంత్రి స్తానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి లాలం జానకి, ఎంపిపి కురచా జయమ్మ పార్టీ అధ్యక్షులు రాజబాబు, యువజన విభాగం అధ్యక్షులు స్వామి నాయుడు, దేవరాపల్లి మండల వైసిపి పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు గ్రామ, మండలస్థాయి నాయకులు, అధికారులు పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల వేదిక "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ(అడ్మిన్) కలిసి నేరుగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని,వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు,భర్త/అత్తారింటి వేధింపులు, భూ, ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదు దారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి "స్పందన"లో స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని,తీసుకున్న చర్యలను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 107లు ఫిర్యాదులు అందాయి. ఈ స్పందన కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటుగా అదనపు ఎస్పీ(అడ్మిన్) డా., ఓ.దిలీప్ కిరణ్ , ఎస్పి సి ఐ సిహెచ్. లక్ష్మణ రావు, డి.సి.ఆర్.బి సిఐ సిహెచ్.వాసునాయుడు, డి.సి.ఆర్.బి. ఎస్ఐ ఎస్కె .ఫక్రుద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్కువగా మాట్లాడటం వల్ల ఒత్తిడి తగ్గుతుంది

వృద్ధులు ఎక్కువ మాట్లాడితే ఎగతాళి చేస్తారు, కానీ వైద్యులు దానిని వరంలా చూస్తారు: రిటైర్ అయినవారు (సీనియర్ సిటిజన్లు) ఎక్కువగా మాట్లాడాలని వైద్యులు అంటున్నారు, ఎందుకంటే జ్ఞాపకశక్తి కోల్పోకుండా నిరోధించడానికి ప్రస్తుతానికి మార్గం లేదు. ఎక్కువ మాట్లాడటం ఒక్కటే మార్గం. సీనియర్ సిటిజన్లు ఎక్కువగా మాట్లాడటం వల్ల కనీసం మూడు ప్రయోజనాలు ఉన్నాయి.

మొదటి: మాట్లాడటం మెదడును ఉత్తేజపరుస్తుంది, ఎందుకంటే భాష మరియు ఆలోచనలు ఒకదానితో ఒకటి సంభాషించుకుంటాయి, ముఖ్యంగా త్వరగా మాట్లాడేటప్పుడు, ఇది సహజంగా ఆలోచనను వేగవంతం చేస్తుంది మరియు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. నాన్-వెర్బల్ సీనియర్ సిటిజన్లు జ్ఞాపకశక్తి కోల్పోయే అవకాశం ఉంది.

రెండవది: ఎక్కువగా మాట్లాడటం వల్ల ఒత్తిడి తగ్గుతుంది, మానసిక అనారోగ్యాన్ని నివారిస్తుంది మరియు ఒత్తిడిని తగ్గిస్తుంది. తరచుగా, ఏమీ చెప్పకుండా, ప్రతిదీ హృదయంలో ఉంచబడుతుంది, ఊపిరాడకుండా మరియు అసౌకర్యంగా అనిపిస్తుంది, అందువల్ల, పెద్దలకు మరింత మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం మంచిది.

మూడవది: ప్రసంగం ముఖంలోని చురుకైన కండరాలకు వ్యాయామం చేస్తుంది, గొంతుకు వ్యాయామం చేస్తుంది, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని పెంచుతుంది మరియు కళ్ళు మరియు చెవులను దెబ్బతీసే వెర్రిగా మరియు చెవుడు యొక్క గుప్త ప్రమాదాలను తగ్గిస్తుంది.

సంక్షిప్తంగా, రిటైర్డ్ అయిన, అంటే సీనియర్ సిటిజన్గా, ఆల్జీమర్స్‌ను నివారించడానికి ఏకైక మార్గం మీకు ఏలైనంత ఎక్కువ మంది వ్యక్తులతో మాట్లాడటం మరియు చురుకుగా సంభాషించడం. దీనికి మరే ఇతర నివారణ లేదు.

జన విజ్ఞాన రాష్ట్ర యాత్ర పిల్లలకు ఉపయోగం : హెచ్ఎం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కళాయాత్ర ఘనంగా జరిగింది. మ్యాజిక్కు మరియు బృందగానం కళా యాత్ర టీం లీడర్స్ పీటర్ బంగారాజు బృందం ఆధ్వర్యంలో చైతన్యంతమైన పాటలు పాడారు.

జి.మురళీధర్ కళాయాత్ర కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. త్రిమూర్తులు , మెజిషియన్ సి. హెచ్. శ్రీ రాములు , జిల్లా ప్రధాన కార్యదర్శి కొలగాని వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సైన్స్ కళా యాత్ర ఎంతగానో విద్యార్థులకు ఉపయోగపడిందని హెచ్ఎం రాణి లలిత వెంకటరమణ సత్య పతి సైన్స్ ఉపాధ్యాయులు తదితరులు తెలిపారు.

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న నాగ జగదీష్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మాడుగుల నియోజవర్గం కే కోటపాడు మండలం గొండుపాలెం లో రా కదిలి రా బహిరంగ సభకు విచ్చేసిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు హెలిపాడ్ వద్ద చంద్రబాబుకు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

సైన్స్ కళాజాతాను జయప్రదం చేయండి

జనవిజ్ఞాన వేదిక అనకాపల్లి జిల్లా కమిటీ

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లిలో ఆదిమ మానవుణ్ణి ఆధునిక మానవునిగా మర్చింది శాస్త్రీయ ఆలోచన. రాతియుగం నుండి రాకెట్ యుగం వరకూ మార్పుకు కారణం సైన్సే. జంతువుల నుండి మనుషులను వేరు చేసింది శాస్త్రీయ అవగాహన. గుడిసెవాసి నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వరకూ తీసుకువచ్చింది సైన్స్. మానవ జీవిత విధానాన్ని దినదినాభివృద్ధి చేస్తున్నది శాస్త్రీయ దృక్పథం. శాస్త్రీయత పెరగాలంటే కావాల్సింది సైన్స్పై మరొకటి కాదు. మూఢనమ్మకాల బారినుండి కాపాడేది సైన్స్ ప్రచారం మాత్రమే. ఇదే ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం.

ఫిబ్రవరి 5వ తేదీ నుండి 18వ తేదీ వరకూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కలుపుకుంటూ పట్టణాలకు, బస్తీలకు, పల్లెలకు జెవివి ప్రజాసైన్స్ కళాయాత్ర రానున్నది. విజ్ఞానాన్ని అందించే ఈ సైన్స్ కళాయాత్రకు స్వాగతం పలకండి. తిలకించండి సహకరించండి.

ఈ కళాజాతా ఫిబ్రవరి 5 వ తేదీ పెద్దాపురం కేంద్రంగా ప్రారంభం కాబోతున్న ఈ కళాజాతా అనకాపల్లి జిల్లా లో మధ్యాహ్నం 2 గంటలకి నక్కపల్లి (%బాయ్% స్కూల్)మరియు అచ్యుతాపురం(భవానీ విద్య నికేతన్)సాయంత్రం 6 గంటలకి ఘనంగా నిర్వహించబడుతుంది కావున ఆ మండల కేంద్రంలో ఉండే ప్రజాసంఘాలు మరియు గ్రామాల్లో ఉండే ప్రజలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేస్తారని కోరుతున్నాను అని కొలగాని వరప్రసాద్ పత్రికా విలేకరులకు తెలిపారు.

వీటితో చేసిన బ్రేక్‌ఫాస్ట్ తింటే.. త్వరగా బరువు తగ్గుతారు..!

కరోనా పుణ్యామా అంటూ.. చాలా మందికి ఆరోగ్యంపై శ్రద్ధపెరిగింది. వారి డైట్‌లో అన్‌హెల్తీ ఆహారాన్ని తీసేసి.. ఆరోగ్యకరమైన, పోషకవిలువలున్న ఆహారానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ మధ్యకాలంలో చిరుధాన్యాలు తమ ఆహారంలో చేర్చుకోవడానికి ఎక్కువమంది ఆసక్తి చూపుతున్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమంటూ చిరుధాన్యాలను తమ ఆహార మెనూలో చేర్చుకోవడానికి ఇష్టపడుతున్నారు. అరికల పొంగలి, కొర్రల ఇడ్లీ, సజ్జల దోశలు, జొన్న రొట్టెలు.. ఇలా చిరుధాన్యాలతో ఎన్నో రకాల డిషెస్ చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. చిరుధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యానికి మంచిది, ఎన్నో అనారోగ్యాలు దూరమవుతాయని చాలా మందికి తెలుసు. ఇవి మనం ఫిట్‌గా ఉండటానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీర బరువుని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతోపాటు, మీ డైట్‌లో చిరుధాన్యాలు చేర్చుకుంటే మంచి రిజల్ట్సు ఉంటాయని చెబుతున్నారు.

చిరుధాన్యాలలో మన శరీరానికి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కార్బోహైడ్రేట్స్, ప్రొటీన్, ఫైబర్, సాల్ట్, మినరల్స్, విటమిన్ B12, B6 వంటి పోషకాలు మెండు గా ఉంటాయి. . మాంసాహారంతో పోలిస్తే చిరుధాన్యాల్లో ప్రొటీన్ ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతు న్నారు. దీనిలో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. మహిళలు చిరుధాన్యాలను వారి డైట్‌లో చేర్చుకుంటే.. రక్తహీనత సమస్య పరిష్కారం అవుతుంది. దీనిలో పుష్కలంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియ సమస్యలను దూరం చేస్తుంది. బౌల్ మూవ్‌మెంట్ సాఫీగా ఉండేలా చూసుకుంటుంది.

కొలెస్ట్రాల్ తగ్గుతుంది.. చిరుధాన్యాలు బరువు తగ్గేందుకు సహాయపడతాయని ఇక్రిశాట్ వెల్లడించింది. . చిరుధాన్యాలను తరచూ తినడం వల్ల శరీరంలోని మొత్తం కొలెస్ట్రాల్‌తో పాటు, హానికారక ట్రైగ్లిజరైడ్స్ మోతాదునూ తగ్గిస్తాయని స్పష్టం చేసింది. వివిధ దేశాలకు చెందిన ఐదు సంస్థలు ఇక్రిశాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అధ్యయనంలో ఇప్పటికే జరిగిన 19 పరిశోధనల ఫలితాలను విశ్లేషించారు. చిరుధాన్యాలను తరచూ తిన్నవారిలో మొత్తం కొలెస్ట్రాల్ మోతాదు 8% వరకు తగ్గిందని, అదే సమయంలో హానికారక లోడెన్సిటీ లిపిప్రోటీన్ కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్), ట్రైగ్లిజరాల్ కూడా 10% వరకు తగ్గినట్లు ఈ అధ్యయనం స్పష్టం చేసింది.

క్యాలరీలు త్వరగా కరుగుతాయి.. చిరుధాన్యాలలో ఉండే ఫైబర్ ఆహారం ద్వారా శరీరం పొందిన అధిక క్యాలరీలను ఖర్చుయ్యేలా చేస్తుంది. దీనివల్ల అధిక బరువు సమస్య దరిచేరదు. చిరుధాన్యాలలో ఉండే.. విటమిన్ B కార్బొహైడ్రేట్లు, ఫ్యాట్స్‌ను విచ్ఛిన్నం చేసి.. రక్తంలోని హెమాటోక్రిట్ స్థాయిల్ని అదుపులోకి తెస్తుంది. దీని కారణంగా రక్తనాళాల్లో ఎక్కువ కొవ్వులు చేరవు. చిరుధాన్యాలు రోజూ ఆహారంలో చేర్చుకుంటే గుండె సమస్యలు రావని నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గుతారు.. బరువు తగ్గాలనుకునే వారికి చిరుధాన్యాలు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. పప్పు ధాన్యాలతో పోలిస్తే చిరుధాన్యాల్లో ఫైబర్, విటమిన్లు, ఫ్యాటీ యాసిడ్స్, అమైనో యాసిడ్స్.. వంటివన్నీ అధికంగా లభిస్తాయి. దీనిలో మాంగనీస్, ఫాస్ఫరస్, మెగ్నీషియం, కాపర్.. వంటి శరీరానికి అవసరమైన మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన పోషకాలన్నీ లభించడం వల్ల ఎక్కువ సమయం ఆకలి వేయకుండా ఉంటుంది. చిరుధాన్యాలు జీవక్రియల పనితీరును కూడా మెరుగుపరుస్తాయి. దీంతో శరీరంలో పేరుకున్న కొవ్వు నిల్వలు సులభంగా కరిగిపోతాయి. దీనివల్ల, శరీర బరువు కంట్రోల్‌లోనికి వస్తుంది.

ఎముకలు స్ట్రాంగ్ అవుతాయి.. ఈ రోజుల్లో చాలా మంది మహిళలు కాల్షియం లోపంతో బాధపడుతున్నారు. దీనికారణంగా ఎముకల సమస్యలు అధికమవుతున్నాయి. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాలు తీసుకుంటే.. కాల్షియం లోపాన్ని భర్తీ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాగులో లభించే కాల్షియం, విటమిన్ 'డి'.. ఎముకలు బలంగా తయారయ్యేందుకు దోహదపడతాయి. కాబట్టి రోజూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే ఎముకలు దృఢంగా తయారవుతాయి.

కాళ్ల వాపు కిడ్నీ జబ్బుకు సంకేతమా?

నడుము నొప్పి వస్తే చాలు కిడ్నీ జబ్బు ఉందని, కిడ్నీల్లో రాళ్లు ఉన్నాయని అందుకే నడుము నొప్పి వస్తుందని అంటారు. అలాగే మూత్రం రంగు మారితే, కాళ్ల వాపు వస్తే కిడ్నీలు పాడై పోయాయని భయపడతారు. అయితే ఇందులో కొంత నిజం ఉన్న మాట వాస్తవమే అయినా.. ప్రతి చిన్న విషయానికి మదన పడిపోవాల్సిన అవసరం లేదని అంటున్నారు వైద్యులు. అలాగే శరీరంలో వచ్చే చిన్న చిన్న మార్పులను కూడా క్షుణ్ణంగా గమనించాలని సూచిస్తున్నారు.

దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి అనేది గుర్తించబడని ప్రజారోగ్య సంక్షభం. దీని వల్ల చనిపోతున్న వారి సంఖ్య.. రొమ్ము క్యాన్సర్ లేదా ప్రోస్టేట్ క్యాన్సర్ కంటే ఎక్కువగా ఉంది. కిడ్నీ జబ్బు, మధుమేహం, అధిక రక్తపోటు ఈ మూడూ ఉన్న వారి కాళ్లలో ఎడెమా(వాపు) రావొచ్చు.

కాళ్ళ వాపుకు కారణాలేంటి? కాళ్లలో వాపు అనేక కారణాల వస్తుంది. ఈ కారణాలు సాధారణం నుండి తీవ్రమైనవి వరకు ఉంటాయి. ఎక్కువ సేపు కూర్చున్నా లేదా నిలబడినా - లేదా మీరు చాలా బిగుతుగా ఉండే పాంటులు ధరించినా.. మీ కాళ్ళలో ద్రవం పేరుకుపోతుంది దీని వల్ల కాళ్లు ఉబ్బుతాయి. ఇవి సులభంగా పరిష్కరించబడే పరిస్థితులు. మీరు అధిక బరువు, ఊబకాయం లేదా గర్భవతి అయినట్లయితే, మీరు తరచుగా కాళ్ళ వాపును కూడా గమనిస్తారు. ఎందుకంటే పై నుండి వచ్చే ఒత్తిడి మీ కాళ్ళలోకి ద్రవాన్ని క్రిందికి నెట్టివేస్తుంది.

నిరంతర కాలు వాపు, అయితే, అంతర్లీన వైద్య పరిస్థితికి హెచ్చరిక సంకేతం కావచ్చు: గుండె వ్యాధి దీర్ఘకాలిక సిరల లోపం, డీప్ వెయిన్ థ్రాంబోసిస్, గుండె వాపు (పెరికార్డిటిస్), మధుమేహం, కిడ్నీ వ్యాధి లేదా మూత్రపిండ వైఫల్యం, ఊపిరితిత్తుల రక్తపోటు మూత్రపిండాల పాత్ర రెండు మూత్రపిండాలు రక్తం నుండి అదనపు నీరు మరియు వ్యర్థ ఉత్పత్తులను ఫిల్టర్ చేయడానికి "నెఫ్రాన్స్" అని పిలువబడే నిర్మాణాలను ఉపయోగిస్తాయి. అవి మూత్రాన్ని ఏర్పరుస్తాయి. ద్రవ సమతుల్యతను నియంత్రించడం ద్వారా, కిడ్నీలు మొత్తం శరీరంలో సోడియం, పొటాషియం, భాస్వరం మరియు కాల్షియం స్థాయిలను కూడా నియంత్రిస్తాయి. ప్రక్రియ సమర్థవంతంగా పనిచేయడానికి, మూత్ర పిండాలు సరైన ఒత్తిడితో తగినంత రక్త ప్రవాహాన్ని పొందాలి. కిడ్నీకి దారి తీసే ధమనులు పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్‌తో బాధపడుతున్నట్లయితే లేదా దీర్ఘకాలిక సిరల లోపం వంటి రక్త ప్రవాహం మందగించినట్లయితే, మూత్రపిండాలు సరిగ్గా పనిచేయలేవు.

కిడ్నీ వ్యాధికి కారణమేమిటి, సమస్యలు ఏమిటి? 2015-2017 నుండి 76% కిడ్నీ ఫెయిల్యూర్ కేసులలో ప్రాథమిక రోగ నిర్ధారణ మధుమేహం లేదా అధిక రక్తపోటు, పరిస్థితులు అనుసంధానించబడి ఉన్నాయని సూచిస్తున్నాయి. మీకు మూత్రపిండ వ్యాధి ఉన్నట్లయితే, లక్షణాలు ఉన్నా లేదా లేకపోయినా, మీకు హృదయ సంబంధ వ్యాధులు మరియు మరణాల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. అదనంగా, రక్తపాటు చాలా ఎక్కువగా పెరిగితే హృదయ సంబంధ వ్యాధులు మూత్రపిండాల వ్యాధికి కారణమవుతాయి. వ్యాధి ముదిరే వరకు చాలా మందికి లక్షణాలు ఉండవు. కానీ అవి సంభవించినప్పుడు, అవి తరచుగా రక్తంలో వ్యర్థ పదార్థాల పేరుకుపోవడం వల్ల ఉంటాయి. మీరు రక్తపోటుతో పాటు రక్తహీనత, బలహీనమైన ఎముకలు, పోషకాహార లోపం మరియు నరాల మరియు రక్తనాళాలకు నష్టం కలిగించే అవకాశం ఉంది. సమస్యలు నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. కానీ అవి చివరికి మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. కిడ్నీలు విఫలమైన తర్వాత, మీరు సజీవంగా ఉండటానికి డయాలసిస్ లేదా కిడ్నీ మార్పిడి చేయాలి.

కిడ్నీ- కాళ్ల వాపు మధ్య సంబంధం ఏంటి? మూత్రాన్ని వడపోసే నెఫ్రాన్‌లకు నష్టం జరగడం వల్ల నెఫ్రోటిక్ సిండ్రోమ్ అని పిలిచే వ్యాధి బారిన పడతారు. మీ రక్తంలో ప్రోటీన్ అల్బుమిన్ స్థాయిలు తగ్గడం మరియు మూత్రంలో స్థాయిలు పెరగడం వలన ద్రవం పేరుకుపోతుంది. సాధారణంగా చీలమండలు మరియు పాదాల చుట్టూ ఎడెమా ఏర్పడుతుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండం అల్బుమిన్ మూత్రంలోకి ప్రవేశించనివ్వదు.

రెండు పరీక్షలతో కిడ్నీ వ్యాధిని గుర్తించవచ్చు: 1. రక్త పరీక్ష: రక్త పరీక్ష ద్వారా క్రియేటినిన్ కాన్సన్ ట్రేషన్ ను గుర్తించవచ్చు. మూత్రపిండాల పనితీరు తగ్గితే, క్రియేటినిన్ పెరుగుతుంది. 2. **మూత్ర పరీక్ష:** మూత్రంలో అల్బుమిన్ ఎంత ఉందో గుర్తించవచ్చు. దీని వల్ల మూత్రపిండాలు మూత్రాన్ని సక్రమంగా వడపోస్తున్నాయో లేదో తెలుసుకోవచ్చు. మీరు కాళ్ల వాపును గమనించినట్లయితే కారణాన్ని గుర్తించడానికి పరీక్షలు చేయించుకోవాల్సి ఉంటుంది. సమగ్ర వాస్కులర్ కేర్ అనేది మీ రక్త ప్రసరణ వ్యవస్థలోని ఏ భాగాలను ప్రభావితం చేస్తుందో నిర్ధారించడానికి సమగ్ర వాస్కులర్ పరీక్షను అందిస్తుంది. మూత్రపిండ వ్యాధి పాక్షికంగా కారణమా లేదో తెలుసుకోవడానికి రక్త పరీక్షలు అవసరం అవుతాయి.

కనుబొమ్మలు మరింత ఆకర్షణీయంగా కనిపించడం ఎలా?



ముఖ సౌందర్యాన్ని పెంచడంలో కనుబొమ్మల పాత్ర ముఖ్యమైనది. కనుబొమ్మలు లేని ముఖాన్ని ఊహించుకోవడానికి కూడా ఇష్టపడను. చిన్న వెంట్రుకలు ఉన్నా, ఒత్తుగా కనుబొమ్మలు ఉన్నాసరే అందరి కోరిక. ముఖం యొక్క మొత్తం అందాన్ని సులభంగా మార్చగల భాగం కనుబొమ్మ!

మీరు మేకప్ వేసుకునే వారైతే, మరింత మెరుగ్గా కనిపించేలా రాయవచ్చు. ప్రతి ఒక్కరికి భిన్నమైన కనుబొమ్మల డిజైన్ ఉంటుంది. కొన్ని సహజంగా ఆకర్షణీయంగా ఉంటే, చాలా మంది అందంగా కనిపించడానికి పార్లర్‌కు వెళ్లాలి.

1. వంపు లేని కనుబొమ్మలు వంపు లేని కనుబొమ్మల కంటే ఎక్కువ బాధించేది బహుశా ఏమీ లేదు. మీ నుదురులో వంపు లేనప్పుడు, మీ ముఖం ఎల్లప్పుడూ భావరహితంగా కనిపిస్తుంది.

దీనికి మంచి పరిష్కారం: కనుబొమ్మ పెన్సిల్‌ను మీ కనుపాప వెలుపలి అంచుతో సమలేఖనం చేయడం ద్వారా మీ కనుబొమ్మ యొక్క తగిన వంపును గుర్తించండి. అప్పుడు, మీరు ఈ ఆర్క్ పాయింట్ క్రింద నుండి కనుబొమ్మను ఆకృతి చేయడం ప్రారంభించాలి. సహజంగా కనిపించేలా మీ కనుబొమ్మల ఆకారాన్ని నిర్మాయిం చండి. అవి కనుపప్పల నుండి దూరంగా ఉంటే, వాటి పెరుగుదల దిశలో వెంట్రుక లను విడిగా లాగండి, ఇది సహజంగా కనిపిస్తుంది. మీరు దీన్ని మొదటిసారి ప్రయత్నిస్తుంటే, కనుబొమ్మల సహజ ఆకృతిని గుర్తించడానికి నిపుణుల సలహా పొందండి.

2. చాలా చిన్న కనుబొమ్మలు మీ కనుబొమ్మల ప్రారంభ దశల్లో బయటకు వచ్చే చిన్న వెంట్రుకలు మీకు లేకుంటే, వాటికి మేక్‌ఓవర్ ఇవ్వడానికి ఇది సమయం. మీ కనుబొమ్మలను సులభంగా ఎలా ఆసక్తికరంగా మార్చుకోవాలో ఇక్కడ చిట్కాలు ఉన్నాయి: మీ ముక్కు కొన నుండి వరుసలో ఉంచడం ద్వారా మీ నుదురు కోసం సరైన ప్రారంభ బిందువును కనుగొనండి మరియు ముదువైన, చక్కటి చిట్కా నుదురు పెన్సిల్‌తో తేలికపాటి, ఈకలతో కూడిన స్ట్రోకులను సృష్టించండి. మీ కనుబొమ్మల అంచుకు కొద్దిగా ఫ్లిక్ జోడించడం మర్చిపోవద్దు. అదే రంగు యొక్క కనుబొమ్మ పొడి వాటి మధ్య అంతరాలను పూరించడానికి మరియు మరింత సహజమైన రూపాన్ని సృష్టించడా నికి కూడా సహాయపడుతుంది. చాలా పొట్టి కనుబొమ్మల కోసం, శాశ్వత పరిష్కారం పొందడానికి ఫైబ్రో పొడిగింపులను ఎంచుకోండి.

3. చిన్న/సన్నని కనుబొమ్మలు చిన్న వెంట్రుకలు, సన్నని కనుబొమ్మలు లేదా అసమాన కనుబొమ్మలు కలిగి ఉండటం ప్రతి ఒక్కరికీ చికాకు కలిగిచేదే. కానీ, కొన్ని సింపుల్ ట్రిక్స్‌తో మీరు ఈ సన్నని కనుబొమ్మ సమస్యను త్వరగా వదిలించుకోవచ్చు. నిమిషాల్లో లష్ కనుబొమ్మలను ఎలా పొందాలో ఇక్కడ చిట్కాలు ఉన్నాయి: మీ కనుబొమ్మ జుట్టు రంగుకు సరిపోయే బ్రష్ మరియు ఐబ్రో పొడర్ తీసుకోండి. బ్రష్ యొక్క విప్పుత ముగింపును ఉపయోగించి, కనుబొమ్మల అసమాన ప్రాంతాలను పూరించడం ప్రారంభించండి. అలాగే, బ్రష్ యొక్క కొనతో కనుబొమ్మల అంచులను అలంకరించండి. మీరు కనుబొమ్మ పెన్సిల్‌ను ఉపయోగిస్తుంటే, సున్నితంగా మరియు సహజమైన ఆకృతి కోసం చాలా తేలికగా వర్తించండి. నేరుగా నుదురు గీతను గీయడానికి బదులుగా, మృదువైన చేతితో చిన్న గీతలను సృష్టించండి. చర్మానికి వ్యతిరేకంగా పెన్సిల్‌ను చాలా గట్టిగా నొక్కవద్దు.

4. చాలా పొడవైన కనుబొమ్మలు కనుబొమ్మలు పొడవాటి తోకలను కలిగి ఉంటే, ముఖం మొత్తం వంగిపోయి కనిపిస్తుంది. అందువల్ల, కనుబొమ్మలను సరైన రీతిలో ఆకృతి చేయడానికి సరైన నుదురు రిడ్జ్ ముఖ్యం. ఆకర్షణీయమైన కనుబొమ్మ అంచును ఎలా తయారు చేయాలో ఇక్కడ ఉంది: పెన్సిల్‌ను నేరుగా మీ ముక్కు ముందు పట్టుకుని, విశ్రాంతిగా కదిలించండి. మీరు దానిని మీ కనుబొమ్మ ప్రారంభం నుండి చివరి వరకు గుర్తు పెట్టండి. అదే డిజైన్‌లో, ఐబ్రో పెన్సిల్ లేదా ఐబ్రో కలర్‌ని ఉపయోగించి కనుబొమ్మలను నేచురల్ లుక్ కోసం గీయండి.

పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధికి సంకేతం కావొచ్చు!

మన శరీరంలో కిడ్నీ చాలా ముఖ్యమైన అవయవం. మూత్రం రూపంలో శరీరంలో ఉండే చెడు పదార్థాలు, రసాయనాలను తొలగించడం దీని ముఖ్యమైన పని. కానీ, మూత్రపిండంలో ఏదైనా తేడాగా కనిపిస్తే.. వ్యాధుల బారిన పడేందుకు సంకేతాలుగా గుర్తించాలి. మూత్రపిండాల్లో చిన్న తిత్తులు ఏర్పడటం ప్రారంభిస్తాయి. దీన్నే పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్ అంటారు. సకాలంలో చికిత్స చేయకపోతే, పరిస్థితి తీవ్రంగా మారడం ప్రారంభమవుతుంది. అయితే ఈ సమస్యను సకాలంలో గుర్తించడం వల్లనే నియంత్రించే అవకాశం ఉంది.

గత కొన్నేళ్లుగా పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి కేసులు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఇది ఏ వయసులోనైనా జరగవచ్చు. ఈ వ్యాధిలో మూత్రపిండంలో తిత్తులు ఏర్పడటం ప్రారంభిస్తాయి. దీనిలో ద్రవం కూడా నిండి ఉంటుంది. కొన్నిసార్లు పొక్కులు కూడా రావచ్చు. ఇలా జరిగితే కిడ్నీ పని చేసే సామర్థ్యం దెబ్బతింటుంది. ఈ వ్యాధిని సకాలంలో నియంత్రించకపోతే కిడ్నీ ఫెయిల్యూర్‌కు

దారితీస్తుందని న్యూరాలజిస్ట్ డాక్టర్ హిమాన్షు శర్మ తెలిపారు. ఈ పరిస్థితిలో డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడికి కూడా అవకాశం ఏర్పడుతుంది.

ఈ వ్యాధి రావడానికి నిర్దిష్ట కారణాలేమీ లేవని డాక్టర్ తెలిపారు. ఇది జన్యుపరమైన వ్యాధి, ఇది ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమిస్తుందని తెలిపారు. PKD సోకిన వ్యక్తులు కూడా కాలేయం, ప్యాంక్రియాస్‌తో సమస్యలను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. రక్తపోటు ఉన్నవారికి పాలిసిస్టిక్ కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.

లక్షణాలు అలస్యంగా బయటపడతాయి..ఈ వ్యాధి లక్షణాలు చాలా ఆలస్యంగా గుర్తిస్తుంటారు. 40 ఏళు ధాటిన తర్వాత శరీరంలో సమస్యలు పెరుగుతాయి. ఆ సమయంలో సీకేడీ లక్షణాలు కనిపిస్తాయి.

లక్షణాలు ఇవే..

పొత్తికడుపు పెరగడం, మూత్రంలో రక్తం, నిరంతర వెన్నునొప్పి, తరచుగా మూత్ర విసర్జన.

ఇలాంటి వారు ప్రమాదంలో పడ్డట్టే..

ఒక వ్యక్తి కుటుంబంలో PKDతో బాధపడుతున్నట్లయితే, ఈ వ్యాధి ఒక తరం నుంచి మరొక తరానికి వ్యాపిస్తుంది. అటువంటి పరిస్థితిలో, కిడ్నీలో తిత్తులు ఏర్పడటంలో ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యం. సకాలంలో చికిత్స చేస్తే, ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు. సరైన సమయంలో చికిత్స పొందడం ద్వారా తిత్తుల సమస్య నయమవుతుంది. కానీ, రోగి దాని గురించి అజాగ్రత్తగా ఉంటే, రాబోయే కొన్నేళ్లలో కిడ్నీ కూడా పాడయ్యే అవకాశం ఉంటుంది.

వీళ్లు పసుపు తీసుకుంటే యమ డేంజర్.. ఈ సమస్యలు ఉంటే దూరంగా ఉండండి

పసుపు ఆరోగ్యానికి ఎంతగా మేలు చేస్తుందో ప్రతేక్కంగా చెప్పాల్సిన పనే లేదు. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ డయాబెటిక్ లక్షణాలు పలు సమస్యలను దూరం చేస్తాయి. గుండె, గట్, మెదడుకు ఎన్నో లాభాలను చేస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని ఎన్నో పరిశోధనలు వెల్లడించాయి. ముఖ్యముగా పచ్చి పసుపు మరింతగా మేలు చేస్తుందని వైద్యులు చెప్తున్నారు. ఈ కారణంగానే పచ్చి పసుపును జ్యూస్‌ల్లోనూ, వేడి పాలల్లోనూ, వంటల్లో , ఊరగాయలు, రోజువారీ చట్నీలలోను, పులుసులోను ఇలా అనేకరకాలుగా డైట్?లో మైంటైన్ చేస్తుంటారు చాలా మంది. అయితే మీరు ఇక్కడే ఒక్కటి తెలుసుకోవాలి. పసుపు ఎంతగా మేలు చేస్తుందో మనందరికీ తెలిసిందే. కానీ కొన్ని ఆరోగ్య సమస్యలున్నవారు మాత్రం పసుపు సప్లిమెంట్లకు దూరంగా ఉండటం మంచిదట. ఏ ఏ ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పసుపుకి దూరంగా ఉండాలి..? ఒకవేళ ఆ ఆరోగ్య సమస్యలున్నవారు పసుపును వాడితే ఏమవుతుంది. ఇవుడు మనం తెలుసుకుందాం..

శస్త్రచికిత్సలు చేసుకునేవారు.. ఆరోగ్యవరంగా సర్జరీలు చేయించుకోవాలనుకునే వారు పసుపు, పసుపు సప్లిమెంట్లను తప్పకుండా మానేయాలని డాక్టర్స్ సూచిస్తున్నారు. దీనికి గల కారణం చూస్కుంటే రక్తం గడ్డకట్టే సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తుందట. అందువల్లే సర్జరీ షెడ్యూల్ దగ్గరగా ఉన్నప్పుడు పసుపు మానేయాలి.

డయాబెటిస్ ఉన్నవారు.. డయాబెటిస్ ఉన్నవాళ్లు పసుపును దాదాపుగా తగ్గిస్తే ఆరోగ్యానికి మంచిది. డయాబెటిస్‌తో బాధపడుతూ.. మందులు వాడుతున్నవారు పసుపును వాడితే రక్తంలో షుగర్ స్థాయిలు తగ్గిపోతాయట. చక్కెర స్థాయిలను తగ్గించుకునేందుకే మందులు తీసుకుంటుంటే, పసుపు కూడా షుగర్ లెవెల్స్ తగ్గిస్తుంది. ఇలా మరింతగా చక్కరస్థాయి తగ్గిపోతే ఆరోగ్యం మరింతగా దెబ్బ తింటుందని డాక్టర్స్ అంటున్నారు.

ఐరన్ లోపం ఉన్న వారు.. ఐరన్ లోపంతో బాధపడుతున్నవారు తమ డైట్‌లో పసుపును కొంతవరకు తగ్గిస్తే మంచిది. కొన్ని పరిశోధనల ప్రకారం చేసుకుంటే పసుపు జీర్ణాశయంలోని ఐరన్? శోషణను ప్రభావితం చేస్తుందని తెలిసింది. పసుపును రోజు వారి కార్యక్రమంలో కొంతవరకు తగ్గించి తీసుకుంటే మంచిది. అదేవిధంగా జీర్ణకోశ సమస్యలతో బాధపడుతున్నవారు.. మెడిసిన్ వాడుతున్నట్లైతే పసుపు తీసుకోవడ్డని నిపుణులు సూచిస్తున్నారు.

వీటితో పాటు పిత్తాశయం సమస్యలతో బాధపడుతున్నవారు, కిడ్నీలలో రాళ్లతో బాధ పడుతున్నవారు, అలర్జీతో బాధ పడుతున్నవారు ప్రెగ్నన్సీతో ఉన్నవారు , పాలిచ్చే వారు.. పసుపును తగ్గించుకుంటే మంచిదని కొన్ని పరిశోధనలో తేలింది. అంతేకాకుండా పసుపు ను ఎలాంటి సమస్యలు లేనివారు తీసుకున్నప్పటికీ దానిని లిమిట్?గా వాడాలట. కుమ్మ మొత్తంలో తీసుకుంటే ఇప్పుడు తెలియకపోయినప్పటికీ తరువాత అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటారట.

ఇలాంటి గుర్తులున్న మందులు కొంటున్నారా..



చాలా మంది జలుబు, జ్వరం, నొప్పి ఉన్నప్పుడు ఏదైనా మెడికల్ స్టోర్ నుంచి మందులు తీసుకుంటుంటారు. అంటే వైద్యుల సలహా లేకుండానే మందులు వాడుతుంటారు. మనం తీసుకునే మందు గురించి ప్యాకెట్ వెనుక చాలా సమాచారం ఇందనే విషయం చాలా కొద్ది మంది మాత్రమే గమనిస్తుంటారు. మెడిసిన్ ప్యాకెట్ వెనుక భాగంలో దానిపై RX, NRX, XRX అని రాసి ఉంటుంది.

మందుల ప్యాకెట్ వెనుక RX అని ఎందుకు రాసి ఉంది?

మందుల ప్యాకెట్‌పై వివిధ రకాల గుర్తులు ఉంటాయి. ఈ గుర్తులు ఊరికే ఇవ్వలేదు. వాటి కారణంగా, ఔషధం వినియోగానికి సంబంధించిన సూచనలు కూడా ఉన్నాయి. ఇటువంటి గుర్తుల్లో Rx కూడా ఒకటి. Rx అని రాసి ఉంటే ఇటువంటి ఔషధాన్ని డాక్టర్ సలహా ప్రకారం మాత్రమే కొనుగోలు చేయాలి. అదేమిటంటే మీరు ఒక ఔషధం కొనుగోలు చేస్తున్నప్పుడు, ఔషధం ప్యాకెట్‌పై ఇలాంటి గుర్తు కనిపిస్తే, మీరు డాక్టర్ సలహా లేకుండా అలాంటి మందులను కొనుగోలు చేయకూడదని గుర్తించాలి.

NRX, XRX గుర్తులు..

మెడిసిన్ ప్యాకెట్ వెనుక ఎన్ఆర్ఎక్స్ గుర్తు రాసి ఉంటే, ఇటువంటి మందులను సూచించడానికి లైసెన్స్ ఉన్న వైద్యులు మాత్రమే ఇలాంటి మందులను సూచించగలరని అర్థం. ఇటువంటి ఔషధం ఏదైనా మెడికల్ స్టోర్ ద్వారా ఇచ్చినా, మీరు ఈ ఔషధాన్ని కొనుగోలు చేయకూడదు. అది చెడు పరిణామాలను కలిగిస్తుంది.

తెలుగు వారియర్స్ విజయం సాధించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సినిమా క్రికెట్ కలిపే స్పోర్ట్ ఎంటర్‌టైన్మెంట్ అయిన సెలబ్రిటీ క్రికెట్ లీగ్ (సిసిఎల్) ప్రేయులు, క్రికెట్ అభిమానులకు మంచి వినోదాన్ని అందిస్తుందని TFICC తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ క్రికెట్ క్లబ్ వైజాగ్ జై గణేష్ తెలిపారు. వైజాగ్ వైసీఆర్ స్టేడియం లో మార్చ్ 15,16,17 సిసిఎల్ మ్యాచ్ జరుగుతాయి ఎప్పటిలాగే

భారతదేశంలోని 8 విభిన్న భాషల క్రికెట్ టీమ్ల నుండి 200 మందికి పైగా నటీనటులను ఒకచోట చేర్చే సిసిఎల్ తెలుగు వారి యర్స్ విజయం సాధించాలని తాము కోరుకుంటున్నామన్నారు. తెలుగు సినీ సెలబ్రిటీల క్రికెట్ మ్యాచ్ జరిగే రోజుల్లో స్టేడియానికి వచ్చి తెలుగు వారియర్సు ప్రోత్సహించి వారి విజయానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు వారు అధిక సంఖ్యలో తెలుగు వారియర్స్ మ్యాచ్లకు హాజరై నినాదాలతో తమ అభిమాన స్టార్ట్ టీమ్ గెలుపుకు కృషి చేయాలని కోరారు.

2023 లో తెలుగు వారియర్స్ విన్నర్స్ అని గుర్తుచేశారు 2024 లో కూడా విజయం సాధించి అందుకు మన తెలుగువారు సినీ అభిమానులు క్రికెట్ అభిమానులు అందరూ సపోర్ట్ చేయాలి అన్నారు.

బుచ్చంపేట గ్రామంలో సేవలందిస్తున్న వెల్ఫేర్ ఆఫీసర్ అన్నిరెడ్డి రమణ

నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలం బుచ్చంపేట గ్రామపంచాయతీకి సంబంధించి బుచ్చంపేట గ్రామంలో ములంపాక నాగరాజు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఇదే గ్రామానికి చెందిన అనిమిరెడ్డి రమణ (వార్డు కార్యదర్శి) పరామర్శించి ఆరోగ్య స్థితి కనుక్కొని ఉత్తమ వైద్యానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తానని , తనకు భరోసాని కల్పిస్తూ తన సొంత నిధులతో 5000 రూపాయలు వైద్య ఖర్చులు నిమిత్తం సహాయం చేయడం జరిగింది. అదేవిధంగా రజక సంఘం సభ్యులకూ తన వంతు సహాయ సహకారాలు అందించటంలో ముందు ఉంటాను అని తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో రజక సంఘ పెద్దలు మరియు స్నేహితులు పాల్గొనడం జరిగింది. దీనిపట్ల బు చ్చంపేట గ్రామప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు రమణ గారిని అభినందించడం జరిగింది.

తహశీల్దార్ మృతి పట్ల సంతాపాన్ని ప్రకటించిన జిల్లా కలెక్టర్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జనవరి 31వరకు విశాఖ రూరల్ మండలం తహశీల్దారుగా విధులు నిర్వహిస్తూ, బదిలీపై రిలీవ్ అయిన నవలల రమణయ్య మృతి పట్ల జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముందు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దార్ రమణయ్య హత్యకు గురికావడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించిదన్నారు. దోషులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆయన మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, సంతాపాన్ని ప్రకటిస్తూ రమణయ్య ఆత్మకు శాంతి కలగాలని జిల్లా అధికారులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మాయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, జివిఎంసి, పోలీస్ శాఖాధికారులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లాలో దేవులపల్లి అమర్ పర్యటన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ మంగళవారం నుంచి విశాఖపట్టణం జిల్లాలో మూడు రోజుల పాటు పర్యటించనున్నారు. ఫిబ్రవరి 6 నుంచి 8వ తేదీ వరకు సాగే పర్యటనలో భాగంగా ఆయన జిల్లాలోని పలువురు అధికారులను, ప్రజా ప్రతినిధులను కలుసుకుంటారు. ముందుగా నిర్దేశించిన వివిధ అధికారిక కార్యక్రమాల్లో కూడా పాల్గొంటారు. మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి విమానయాన మార్గం ద్వారా విశాఖపట్టణం చేరుకొని స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో బస చేస్తారు. పర్యటన అనంతరం 8వ తేదీ మధ్యాహ్నం నేరుగా హైదరాబాద్ చేరుకుంటారు. ఈ మేరకు జిల్లా అధికార యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేసింది.

మీ అధికారం కోసం రాష్ట్ర భవిష్యత్తును నాశనం చేయొద్దు!: అమర్నాథ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా జరిగిన పారిశ్రామిక అభివృద్ధి ప్రతిపక్ష నాయకులకు, ఎల్లో మీడియాకు కనిపించలేదా? అని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ప్రశ్నించారు. స్థానిక సర్క్యూట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014-19 మధ్య జరిగిన పారిశ్రామిక అభివృద్ధికి, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధికి చాలా తేడా ఉందని, దీనిపై చర్చుచేందుకు తాను సిద్ధంగా ఉన్నానని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఎల్లో మీడియాకు, ప్రతిపక్షాలకు తప్ప ప్రజలకు సవివరంగా తెలుస్తున్నాయని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించడానికి తాను సిద్ధంగా ఉన్నానని అమర్నాథ్ స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 30 నుంచి 40 వేల కోట్ల రూపాయల పారిశ్రామిక ఒప్పందాలు జరిగితే, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో 90 వేల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తద్వారా లక్ష ఇరవై వేల మందికి ఉపాధి అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లను అంచనాలకు మించి తీర్చిదిద్దామని మంత్రి చెబుతూ చంద్రబాబు నాయుడు హయాంలో 1, 20, 000 ఎం ఎస్ ఎం ఈ లు వస్తే, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో 3,50,000 ఎం ఎస్ ఎం ఈ లు ఏర్పాటయ్యాయని, తద్వారా 15 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయని అన్నారు. చంద్రబాబు హయాంలో లక్ష పరిశ్రమలు మూత పడిన విషయం వారికి గుర్తు లేదా? అని అమర్నాథ్ ప్రశ్నించారు.

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో గ్రాసం ఇండస్ట్రీస్, అపోలో టైర్స్, ఏ.సి.టీ టైర్స్, ఏసీ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీస్, ఎన్ టి పి సి ఆధ్వర్యంలో గ్రీన్ హైడ్రోజన్ హబ్బులు ఏర్పాటు ఏర్పాటు అవుతున్నా అభి ప్రతిపక్షాల కళ్ళకు, ఎల్లో మీడియాకు కనిపించలేదా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో మూడు పారిశ్రామిక కారిడార్లను ఏర్పాటు చేయడంతో పాటు, పారిశ్రామికవేత్తలకు అవసరమైన భూమిని సిద్ధం చేశామని, లక్షలాదిమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని ఆయన వివరించారు. విశాఖలో జరిగిన పారిశ్రామిక సదస్సుకు హాజరైన పారిశ్రామిక దిగ్గజాలు మన రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిని గొప్పగా చెప్పుకున్నారని అమర్నాథ్ తెలియజేశారు. రాష్ట్రంలో మూడు కొత్త పోర్టులు, ఒక ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, అదానీ డేటా సెంటర్ వంటివి రూపుదిద్దుకుంటున్న విషయం ప్రతిపక్షాలు గుర్తించకపోవడం దురదృష్టకరమని అమర్నాథ్ అన్నారు. ఇన్ఫోసిస్, విప్రో, బిఎఫ్.టిసిఎస్ వంటి ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యదక్షతే కారణమని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి అధికారంలో రావడం కోసం రాష్ట్ర భవిష్యత్తును దెబ్బ కొట్టే ప్రయత్నం చేయొద్దని ప్రతిపక్షాలకు, ఎల్లో మీడియాకు మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

ఇదిలా ఉండగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో వైసిపి నిర్వహించిన బహిరంగ సభలకు లక్షలాదిగా ప్రజలు తరలివస్తున్నారంటే ఆంధ్రప్రదేశ్లో వైసిపి ప్రభంజనం ఎంత ఉధృతంగా ఉందో అర్థం చేసుకోవచ్చని మంత్రి అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని, పార్టీ నుంచి కొంత మంది వెళ్లిపోవడంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి అమర్నాథ్ సమాధానం చెబుతూ ఎన్నికల సమయంలో ఏ పార్టీలోనైనా ఇటువంటివి సహజంగానే జరుగుతాయని, అభివృద్ధి జరగలేదని సాకుతో ఎవరు వెళ్లలేదని స్పష్టం చేశారు. కొంతమంది అలా చెప్పి వెళ్లి ఉంటే.. ప్రభుత్వంలో ఉన్నప్పుడు వారు ఎందుకు మాట్లాడలేదని అమర్నాథ్ ప్రశ్నించారు. పార్టీని వీడి ఏ కొద్దిమందో వెళ్ళినా.. సైన్యమంతా జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచి ఉందని ఆయన గుర్తు చేశారు. టిడిపి, జనసేన పొత్తుకు సంబంధించిన అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ చంద్రబాబు, ఎన్టీఆర్ నుంచి పార్టీ లాక్కున్న తర్వాత చంద్రబాబు ఒంటరిగా ఎప్పుడైనా పోటీ చేశారా? ప్రతి ఎన్నికలోను ఏదో ఒక పార్టీతో పొత్తు పెట్టుకుంటూనే ఉన్నారని ఎగ్గేవా చేశారు. చంద్రబాబు నాయుడు పొత్తు ధర్మాన్ని పాటించకుండా తనకు నచ్చినట్టుగా సీట్లను ప్రకటించుకున్నారని, అందుకు ప్రతిగా పవన్ కళ్యాణ్ కూడా రెండు సీట్లను ప్రకటించడానికి చూసి ఆయన నిర్ణయం సరైనదేనని అనుకున్నానని, ఇకపై చంద్రబాబు ఎన్ని సీట్లు ప్రకటిస్తే, పవన్ కళ్యాణ్ కూడా అన్ని సీట్లు ప్రకటించాలని అమర్నాథ్ సూచించారు సూచించారు. చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ మధ్య ఎన్ని రోజులు చర్చలు జరిగిన ఒరిగేదేమీ లేదని వైసీపీ విజయాన్ని వీరు అడ్డుకోలేరని అమర్నాథ్ జోస్యం చెప్పారు.

జగన్మోహన్ రెడ్డితోనే నా భవిష్యత్తు

కాగా వచ్చే ఎన్నికల్లో తను ఎక్కడి నుంచి పోటీ చేయాలన్న అంశంపై స్పష్టత రాలేదంటూ జరుగుతున్న ప్రచారంపై మంత్రి అమర్నాథ్ వివరణ ఇచ్చారు. తన రాజకీయ భవిష్యత్తుపై గతంలో ఏం చెప్పానో, ఇప్పుడు అదే మాట్లాడుతున్నానని అన్నారు. వచ్చే ఎన్నికల కురుక్షేత్రంలో జగన్మోహన్ రెడ్డి అర్జునుడు అయితే ఆయన సైన్యంలో అమర్నాథ్ ఒక సైనికుడిగా పని చేస్తాడని చెప్పారు. "నా కుటుంబం గడిచిన 46 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంది. పది సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన ఘనత కూడా తమకు ఉంది. ఇటువంటి అనేక సందర్భాలు గతంలో కూడా చవిచూసాం. తన 28వ ఏటనే అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి అపకాశం జగన్మోహన్ రెడ్డి కల్పించారు. ఆ తర్వాత జిల్లా పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించారు. తన 34వ ఏటనే ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టాను, ఆ తర్వాత తనను మంత్రిని చేసిన జగన్మోహన్ రెడ్డికి తాను ఎప్పుడు రుణపడి ఉంటాను. ఆయన దగ్గర నుంచి ప్రేమాభిమానాలు ఆశించే వ్యక్తిని. పార్టీ అవసరాల కోసం జగన్మోహన్ రెడ్డి తనను ఏ విధంగా ఉపయోగించుకోవాలి అన్నా అందుకు సిద్ధంగా ఉన్నాను. నా రాజకీయ తలరాతను జగన్మోహన్ రెడ్డి రాస్తారు. తాను ఎప్పటికీ ఆయన వెంట నడుస్తాను. ఈ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలుపు కోసం తాను ఎటువంటి త్యాగాల కైనా సిద్ధంగా ఉన్నాను. ఇంతకుమించి తనకు వేరే ఆలోచన లేదు." అని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు.

20వ వార్డులో మళ్ళీ గడపగడపకి మన ప్రభుత్వం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 20వ వార్డు 96 సచివాలయం పెద్దవాల్తేర్ గాంధీ సెంటర్ దగ్గర నుంచి గడపగడపకి మన ప్రభుత్వం అనే కార్యక్రమం 20వ వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మి సురేష్ గారి ఆధ్వర్యంలో జరుగుతుంది. ఈ యొక్క గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న విశాఖ జిల్లా ఎంపీ మరియు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ, ఈ యొక్క కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్స్, వాలంటర్స్, గృహ సారథులు, వైసిఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎంపీవీ సత్యనారాయణ గారి అభిమానులు, 20వ వార్డు కార్పొరేటర్ గారి అభిమానులు ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

రామానుజ సమతా కుంభ్ కు ఆడారి కిషోర్ కు ఆహ్వానం

టీడీపీ యువ నేత కర్షకదేవో భవ కు ముగ్గురు జీయర్ స్వాముల ఆశీస్సులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈ నెల 20 నుంచి త్రిదండి చిన్నజీయర్ స్వామి పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరుగుతున్న రామానుజ సమతా కుంభ్ 2024 మహోత్సవాల్లో పాల్గొనవలసిందిగా తెలుగుదేశం యువనేత ఆడారి కిషోర్ కుమార్ కు ఆహ్వానం లభించింది. ప్రపంచ ఖ్యాతి గాంచిన 216 అడుగుల భగవద్రామానుజాచార్యుల విగ్రహ ప్రతిష్ఠ జరిగి మూడవ వార్షికోత్సవం సందర్భంగా జగద్గురువులు, అవర రామానుజులు గా ఖ్యాతిగాంచిన త్రిదండి చిన్న జీయర్ స్వామి భాగ్యనగరం ఆశ్రమం దివ్య సాకేతం సమీపం లో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఆదివారం దివ్య సాకేతం ను దర్శించిన ఆడారి కిషోర్లో కుమార్ కు దేవనాథ జీయర్ స్వామి మంగళశాసనములు అందించారు. ఈ సందర్భంగా త్వరలో జరిగే సమతా కుంభ్ వేడుకల్లో పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు.

ఉత్తరాంధ్ర ప్రాంతంలో పర్యటించిన సమయంలో పలు ఆలయాలను సందర్శించి, వాటి ప్రచారాన్ని, భూ సమన్వయ పరిష్కారాన్ని చూపవల సిందిగా కిషోర్ కుమార్ కు సూచిం చారు. ఆశ్రమంలోని సాకేత రాముని దర్శనం తదుపరి, వేదపాఠశాల, గోశాల తదితర మంగళ ప్రాంగణాలను కిషోర్ కుమార్ సందర్శించారు.

ఇటీవలే విశాఖ పార్టీఅణకు వచ్చిన చిన్న జీయర్ స్వామి అడారి కిషోర్ కుమార్ చేస్తున్న మిషన్ కర్షకదేవో భవ ప్రాజెక్ట్ 50 వ అవగాహనా సదస్సు



బ్రోచర్‌ను విడుదల చేసి, మంగళ శాసనములు అందించిన విషయం తెలిసిందే.

కర్షక దేవో భవ మిషన్ ద్వారా నేరుగా రైతులకు లబ్ధి చెందేలా అడారి కిషోర్ కుమార్ చేస్తున్న కృషిని త్రిదండి అహోబల జీయర్ స్వామి అభినందించారు.

"ఓటు, ఓటరు, రాజకీయ పార్టీలు".

చైతన్యం, మార్పు రావల్సినది ఓటరు లో కాదు.

రాజకీయ పార్టీల, వాటి నేతలలో.

ప్రజలకు సువరి పాలన అన్న సత్ సంకల్పంతో పార్టీలు పెట్టి పాలన సాగించాలి.

అన్న వారిలో చిత్త శుద్ధి కొరవడితే ఓటరు ఏమి చెయ్యగలడు?

మన దేశ ఓటర్లలో 40 నుంచి 45% శాతం మంది విద్యావంతులు కాకపోవడం మరో కారణం.

నేడు చాలా రాజకీయ పార్టీలు ఓటరు అవిద్యను ఆయుధం గా తీసుకుని ప్రలోభాలకు గురి చేయడం పరిపాటి అవితోంది.

సామాన్య ఓటరుకి రాజ్యాంగం గురించి గురించి తెలియదు.

భవిష్యత్తుపై అవగాహన లేదు. కుల పెద్దలు ఏమి చేబితే అది ఆచరించడమే వారికి తెలుసు. చాలా మంది మహిళలు మరీ అజ్ఞానులు.

అవగాహనా రాహిత్యం, అవిద్య, కారణంగా ప్రజాస్వామ్యం పరిడవిల్ల లేక పోతోంది.

అందుకే ఎన్నికల సంస్కరణలు అనివార్యం.

ఓటరుకి అవగాహన కల్పించాలి.

గ్రామ, పంచాయితీ, నగరపాలక స్థాయి నుంచి, అలాగే శాసన సభ, శాసన మండలి, లోక్ సభ వీటిపై ఓటు హక్కు, వినియోగం పై ప్రాథమిక విద్యా స్థాయి నుంచి అవగాహన కల్పించాలి.

ప్రజా ప్రతినిధిగా నిలబడి ఓటు ఆడిగే వారికి కూడా విద్య ప్రమాణాలు నిర్దేశించాలి.

మొన్న మన మోడీ గారు ఢిల్లీ లోని విద్యార్థి, విద్యార్థినిలకు మార్గదర్శకం చేసారు, అలాగే ఓటు హక్కు, వినియోగించడంపై స్వచ్ఛంద సంస్థలు గ్రామ స్థాయి నుంచి ప్రజలలో చైతన్యం తీసుకుని వచ్చే చర్యలు గైకొనాలి.

ఓటు వేసే ముందు ప్రతి పౌరుడు అలోచించి ఏ పార్టీ ఐతే అన్నివర్గాలకు న్యాయం చేకూర్చు గలదు అని ఆత్మ పరిశీలనతో ఓటు హక్కు వినియోగించు కోవాలి. అప్పుడే దేశం అభివృద్ధి వైపు పరిగిడుతుంది.

డా. నండూరి రామకృష్ణ

ఎంజీ హైచ్ స్కూల్ 68-69 బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని జీవీఎంసీ మున్సిపల్ గవర్నమెంట్ హై స్కూల్ 68 - 69 సంవత్సరములలో పదో తరగతి చదివిన ఎస్ ఎస్ సి మొదటి బ్యాచ్ పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక స్థానిక జాల్లి క్లబ్ ఆవరణలో ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమంలో పదో తరగతి చదివి 55 సంవత్సరాల తర్వాత పూర్వపు విద్యార్థులు సమావేశమై ఒకరికొకరు ఆత్మీయ ఆలింగనం చేసుకొని యోగక్షేమాలు అడిగి తెలుసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు , విశాఖపట్నం, వివిధ గ్రామాల నుంచి సుమారుగా 36 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ

సమాజం అధ్యక్షులు, విశాఖ జిల్లా గౌరీ సంఘం అధ్యక్షులు బుద్ధ శివాజి, విశ్రాంతి అధ్యాపకుడు ఎంబీ వి స్వామి,కొడుకుల లక్ష్మీ మోహన్ రావు, బుద్ధ వీరు నాయుడు, బి ఎస్.వి కన్నాజి రావు, పెంటకోట కృష్ణ పరమాత్మ , కే యం నాయుడు మద్దిల మహేశ్వరరావు, ఏఆర్ఎస్ ప్రకాష్ రావు, దాడి సూర్యప్రకాశరావు (డివిస్సి) బుద్ధ సింహాచలం నాయుడు, దొడ్డి గణపతి , శరగడం రామకృష్ణ, డి ఎస్ ఎస్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో ఉదయం అల్పాహారం మధ్యాహ్నం విందు భోజనం అనంతరం గ్రూప్ ఫొటో తీసుకున్నారు .ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న మిత్రులందరికీ బుద్ధ శివాజి గిన్నెలు బహుకరించారు .ఈ ఆత్మీయ కలయిక ప్రతి సంవత్సరం నిర్వహించాలని తీర్మానం చేసినారు .పదో తరగతి తమతో చదివి స్వస్తిపోయిన మిత్రులందరికీ సంతాపం తెలియపరచి వారి మృతికి సంతాప సూచకంగా మౌనం పాటించారు.

డివిఆర్ పార్టీ కార్యాలయం నుంచి రా! కదలి..రా! సభకు భారీగా తెదేపా శ్రేణులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాడుగుల నియోజకవర్గం గొండుపాలెంలో సోమవారం జరిగిన తెదేపా జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడి రా.. కదలి రా! భారీ బహిరంగ సభకు అనకాపల్లి లక్ష్మీనారాయణ నగర్‌లోని తెదేపా దాడి వీరభద్రరావు కార్యాలయం నుంచి తెదేపా నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ మేరకు చంద్రబాబు సభకు తరలి వెళ్లేందుకు పార్టీ శ్రేణులు ఉదయాన్నే పట్టణంలోని లక్ష్మీనారాయణ నగర్‌లోని పార్టీ కార్యాలయానికి చేరుకున్నాయి. నియోజకవర్గంలోని పట్టణం, గ్రామాల నుంచి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. వీరంతా సభా ప్రాంగణానికి తరలి వెళ్లేందుకు 30 కార్లు, బస్సులలో కూడిన వాహనాల కాన్వాయ్‌ని తెదేపా విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ముందుగా పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ వాహనం ముందు బయలుదేరగా తరువాత వెనుకగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కూడిన వాహనాలు ఆయన వాహనాన్ని అనుసరించాయి. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, రాష్ట్ర తెదేపా సెక్రటరీ, నెల్లిమర్ల నియోజకవర్గం పూసపాటిరేగకు చెందిన పతివాడ తమ్మునాయుడు, మాజీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

కుంచాల కళ్యాణికి డాక్టరేట్ ప్రదానం



యలమంచిలి, (విశాఖ సమాచారమ్): ప్రొఫెసర్ ఎమ్. జి.మునిరెడ్డి మార్గదర్శకత్వంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలోపూర్తి స్థాయి స్కాలర్ గా పరిశోధన చేసిన కుంచాల కళ్యాణికి సోమవారం నాడు ఆంధ్రా యూనివర్సిటీ పి.హెచ్.డి డాక్టరేట్ ప్రధానం చేసింది. 'అసెస్ మెంట్ అండ్ ఇంటిగ్రేషన్ ఆఫ్ సస్టైనబుల్ అర్బన్ వాటర్ మ్యానేజ్మెంట్-ఎ కేస్ స్టడీ' ప్రధాన అంశంగా ప్రాథమిక దృష్టి భూమి వినియోగం, భూమి కవర్, భవిష్యత్తు అంచనాలలో మార్పులను విశ్లేషించడంతో పాటుగా ఆమె వాతావరణ మార్పు విశ్లేషణను కూడా నిర్వహించారు.పరిశోధనలో భాగంగా ప్రత్యేకంగా ఆర్-ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ ని ఉపయోగించి వర్షపాతం ఉష్ణోగ్రతలో ట్రెండ్ ను పరిశీలించారు. అదనంగా వివిధ వాటర్షెడ్లు, నీటి డిమాండ్, పట్టణ ప్రాంతాల్లో సమర్థవంతమైన నీటి నిర్వహణకు మద్దతుగా భూగర్భ జలాల కోసం సంభావ్య మండలాలను గుర్తించడం కోసం అర్బన్ హైడ్రాలజీపై అధ్యయనాలు చేశారు. ఈ పరిశోధన తీవ్ర అవసరంలో ఉన్న విశాఖపట్నం స్మార్ట్ సిటీ కోసం ఒక స్థిరమైన నీటి నిర్వహణ వ్యవస్థను పరిశోధించడానికి, సూచించడానికి దోహద పడుతుందని ఆమె అన్నారు. ఇటువంటి అంశాలపై కళ్యాణి చేసిన పరిశోధనకు గాను యూనివర్సిటీ ఆఫ్ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ తీసుకున్నారు.ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ తన పరిశోధనకై లభించిన డాక్టరేట్ ను వైస్ ఛాన్సలర్ చేతులమీదుగా తీసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తనకు సహకరించిన తన తండ్రి వీరయ్యతో పాటుగా ప్రతీ ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. కాగా అవార్డు గ్రహీత కుంచాల కళ్యాణి తండ్రి యలమంచిలి మున్సిపాలిటీలో డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ గా పనిచేస్తున్నారు.ఈ నేపథ్యంలో వారిపురుని పలువురు ప్రశంశలతో ముంచెత్తారు.ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి ప్రొఫెసర్ సి.ఎన్.వి. సత్యనారాయణరెడ్డి ఇతర అధ్యాపకులు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కన్నుమూత

పెద్దపల్లి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత సమస్యలతో ఆయన కొంత కాలంగా బాధపడుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. 1930లో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ లో ఓ మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో ఆయన జన్మించారు.

తెలుగుదేశం పార్టీతో ఆయన రాజకీయ ప్రస్థానం మొదలయింది. తొలుత సుల్తానాబాద్ పీఏసీఎస్ ఛైర్మన్ గా ఆయన గెలిచారు. ఆ తర్వాత 1989లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. 1994లో మళ్లీ టీడీపీ తరపున పోటీ చేసి దాదాపు 40 వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2018లో టీడీపీని వీడి బీఆర్ఎస్ లో చేరారు. 2023లో కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే విజయ రమణారావు గెలుపు కోసం కృషి చేశారు.

ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎంవిఆర్ జన్మదిన వేడుకలు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన రాజకీయ పక్షాల నాయకులు అభిమానులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రముఖ పారిశ్రామికవేత్త , సంఘ సేవకులు ముత్యాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన అభిమానులు మధ్య అత్యంత ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం అనకాపల్లి పట్టణంలోని స్థానిక నరసింగరావుపేట లోని ఎంవిఆర్ స్వగృహంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంవిఆర్ దంప తులకు వేద పండితులు వేద ఆశీర్వచనం అందించి.. దినదినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. అనంతరం ఎంవిఆర్ సతీమణి సూర్యకుమారి, తనయులు రాజేష్ , సతీష్ తో పాటు ఇతర కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, అభిమానుల కేరింతల నడుమ ఎంవిఆర్ బర్త్ డే కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హ్యాపీ బర్త్ డే టూ యూ ఎంవిఆర్ అంటూ విచ్చేసిన ప్రముఖులు బొకేలు, పూలమాలలు,శాలువాలతో ఎంవి ఆర్ ను ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీగా అభిమానులు తరలిరాగా..ఎంవిఆర్ పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కాగా ఎంవిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ఆయన అభిమానులు వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్ లు, స్వ్వ వితరణలు , పేదలకు వస్త్ర దానం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వున్న ఎంవిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

7 వతేదీన దేవులపల్లి అమర్ రచించిన మూడు దారులు పుస్తక పరిచయ సభ

న్యూఢిల్లీ లోని ప్రతిష్ఠాత్మక రూపా పబ్లికేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ ఈ పుస్తకాన్ని ప్రచురించింది. ఇదే పుస్తకాన్ని అమర్ ఇంగ్లీషు లో (The Deccan Powerplay) కూడా రచించారు. ఇంగ్లీషు పుస్తకం న్యూఢిల్లీ లో జనవరి 16న ఆవిష్కరించారు.

విశాఖ లో పుస్తక పరిచయ సభకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.బాలమోహన్ దాస్ గారు ముఖ్య అతిథి. 'లీడర్' పత్రిక సంపాదకులు వి.వి.రమణమూర్తి గారు మూడు దారులు పుస్తకాన్ని సమీక్షిస్తారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ విశ్రాంత ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ పి. బాబి వర్ధన్ గారు సభకు అధ్యక్షత వహిస్తారు. పాత్రికేయ ప్రముఖులు మంగ రాజగోపాల్ గారు ఆత్మీయ ప్రసంగం చేస్తారు. రచయిత దేవులపల్లి అమర్ స్పందనతో సభా కార్యక్రమం ముగుస్తుంది.

మూడు దారులు పుస్తకం గురించి:

వైఎస్ రాజశేఖరరెడ్డి, ఎన్ చంద్రబాబునాయుడు, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి... ప్రజాసేవలో వీరివి భిన్నమైన దారులు. తెలుగునాట రాజకీయాలపై తమదైన ముద్ర వేసిన నేతలు వీరు. ఈ ముగ్గురూ రాజకీయాల్లో ఎంచుకున్న దారుల గురించి, అనుసరించిన పద్ధతుల గురించి విశ్లేషిస్తుంది పుస్తకం. నలభయ్యేళ్ళపాటు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై తమదైన ముద్ర వేసిన ఎందరో నాయకులను అతి దగ్గరగా చూసిన రచయిత, తన అనుభవాన్నంతా మేళవించి రాసిన 'మూడు దారులు', నాయకుల రాజకీయ క్రీడలను, అధికారం కోసం వెన్నుపోట్లకు సైతం వెనుకాడని వారి తెగింపును కళ్ళకు కడుతుంది. ముఖ్యంగా చంద్రబాబు చేసిన 'వైస్రాయ్ కుట్ర' పాఠకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది.

తెలుగు రాష్ట్రాల అవిర్భావం మొదలు, విలీనం, విభజన వంటి పరిణామాలు, వాటి వెనుక ఉద్యమాలు, రాజకీయాలను రచయిత సాధికారికంగా ఆవిష్కరించారు.

కాంగ్రెస్ పార్టీని రెండవ సారి చీల్చి కాంగ్రెస్ (ఐ) అనే కొత్త రాజకీయ పార్టీని 1978 లో ఇందిరాగాంధీ ఏర్పాటు చేయడం మొదలుకుని 2014లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన వరకూ అనేక పరిణామాలను, అందుకు కారణమైన నేతల వైఖరిని విపులంగా చర్చించింది ఈ పుస్తకం. గడచిన నలభయ్యేళ్లలో సంయుక్త ఆంధ్రప్రదేశ్ ను పాలించిన మర్రి చెన్నారెడ్డి మొదలుకుని నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి వరకూ 11 మంది ముఖ్యమంత్రులతోపాటు ప్రస్తుత విభజిత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో చోటు చేసుకున్న సంఘటనలపై రచన విశ్లేషణాత్మకంగా సాగింది. పుస్తకం చదువుతున్నంతసేపూ రాజకీయ వేదికపై ఉత్కంఠభరితమైన తెలుగు సినిమా చూస్తున్నట్టుగా ఉంటుంది.

ఆరోగ్య సేవలకు అధిక ప్రాధాన్యత : డా.గొడవర్తి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రోగులకు సకాలంలో ఆరోగ్యసేవలు అందించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఇనోదయ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా॥గొడవర్తి రామ్మోహన్ అన్నారు. నాగమల్లితోట జంక్షన్‌లోని ఇనోదయ హాస్పిటల్ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా మెగా మెడికల్ క్యాంప్‌ను సోమవారం ఉదయం హాస్పిటల్ ప్రాంగణంలో డా॥గొడవర్తి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాలుగా ప్రజలకు సకాలంలో ఆధునిక వైద్యవిజ్ఞాన సేవలను అందిస్తూ వారి కుటుంబాలలో వెలుగులు నింపుతున్నామని చెప్పారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చిన వైద్యపథకాలను ప్రజలకు ఉచితంగా అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలబడ్డామని వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన ఆరోగ్యవైద్య శిబిరాలను నిర్వహించడమేకాక పలు రోగాల పట్ల అవగాహన కల్పిస్తూ తీసుకోవల్సిన జాగ్రత్తలను కూడా ఎప్పటికప్పుడు వివరిస్తున్నామని, అందుకు ప్రత్యేక మెడికల్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేసామన్నారు. వైద్యరంగంలో నిష్ణాతులైన వైద్యులను నియమించడం ద్వారా రోగులకు సకాలంలో వైద్యసేవలను అందించడంతో పాటు వారి యోగక్షేమాలను ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతోందన్నారు. ఇనోదయ హాస్పిటల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లావణ్య మాట్లాడుతూ ఇప్పటి వరకు 50వేల మంది రోగులకు వైద్యసేవలు అందించడమే కాక, ఏడువేల శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. 15వేల మందికి ఇనోదయ హాస్పిటల్‌లో పలు వైద్యసేవలను అందించామన్నారు. రోగులకు ఉత్తమ వైద్యసేవలను అందించడానికి అవసరమైన ఆధునిక వైద్యపరికరాలతో పాటు నిష్ణాతులైన వైద్యులను అందుబాటులోకి తీసుకొన్నామని, దీనివల్ల రోగుల బంధువులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలన్నదే తమ అభిమతమన్నారు. తమ సిబ్బంది ఎల్లప్పుడూ విధి నిర్వహణలో అప్రమత్తమై ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు.

కార్యక్రమంలో వైద్యులు డా.దేవి, డా.ఎం.గౌతమకృష్ణ, డా.పి.మదన్, డా.పి.సాయికృష్ణ, డా.ఎం.వి.రమణమూర్తి, డా.టి.రవితేజ, డా.జ.శ్రీనుబాబు, డా.సి.సరస్వతి, డా. నాగభూషణం, డా.డి.ఎన్.ఎస్.ప్రకాష్, డా.కె.సత్యసౌజన్య, జనరల్ మేనేజర్ శుభసిస్ తో పాటు హాస్పిటల్ సిబ్బంది, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

మహిళలు సంక్షేమ ప్రదాత జగనన్నకు అండగా నిలవాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మహిళా పక్షపాతి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గెలుపే ధ్యేయంగా మహిళలు వచ్చే ఎన్నికల్లో వైసీపీకి అండగా నిలవాలని వైకాపా అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ కోరారు మండలంలోని మాటూరు గ్రామంలో అనకాపల్లి వైయస్సార్ ఆసరా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భరత కుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తమకు ఓటు వేసి విజయాన్ని చేకూర్చాలని కోరారు. సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరాలంటే వైసీపి కే ఓటు వేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ , వైస్ జెడ్పి చైర్ పర్సన్ లిశెట్టి వరహా సత్యవతమ్మ, ఎంపీపీ గొర్లి సూరిబాబు ,అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు ,జిల్లా వైఎస్ఆర్సిపి యువజన నాయకులు మలసాల కుమార్ రాజా అనకాపల్లి పార్టీ అధ్యక్షులు పెద్దాశెట్టి గోవింద్ , కసింకోట మండలం ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు ,గ్రామ సర్పంచ్ రెవిన్యూ నాయుడు , గ్రామ పార్టీ, నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఓట్లు నమోదు - గుర్తించు కోవలసిన ఎన్నికల కమిషన్ నిబంధనలు ॥

ఓటర్ లిస్ట్ తయారు అయిపోయిన కూడా, ఎలక్షన్స్ నామినేషన్స్ ఫైల్ చేసే చివర రోజుకు 10 వర్కింగ్ డేస్ ముందు వరకు కూడా మనం ఓటు నమోదుకు అప్లై చేసుకోవచ్చు అనే విషయం అందరూ తెలుసుకోవాలి.

అయినప్పటికీ అంతవరకూ కాకుండా ముందే నమోదు చేయించుకోవడం చాలా చాలా మంచిది.

నివాస డోర్ నెంబర్లు మాత్రమే ఓటర్ లిస్టులో పేర్లు నమోదు చేయడానికి పరిగణలోకి తీసుకోవాలి.

షాపులు, పరిశ్రమలు, స్కూళ్లు తదితర వాణిజ్య సంస్థల డోర్ నంబర్స్ తో ఓటర్ల నమోదు చేయరాదు.

(Zero) 00 (Zero Zero) etc లాంటి డోర్ నెంబర్ల తో ఓటర్ల నమోదు చేయకూడదు.

ఒక డోర్ నెంబర్ ఓట్లు ఒక బూత్ లోనే ఉండాలి, వేరు వేరు పోలింగ్ బూతుల్లో చేర్చ రాదు.

ఒక ఇంటి డోర్ నెంబర్ మీద ఉన్న అందరి ఓట్లు వరుస క్రమంలో one by one సీరియల్ గా ఉండాలి.

ఒక ఇంటి డోర్ నెంబర్ పై మొత్తంగా ఎన్ని ఓట్లు ఉండాలి అనే విషయంలో ప్రస్తుతానికి ఖచ్చితమైన నిబంధనలు లేవు

అయితే 10 మించి ఓట్లు ఒకే డోర్ నెంబర్ లో ఉంటే మరింత క్షుణ్ణంగా అధికారులు తనిఖీ చేస్తున్నారు.

అధికారులు ఓటర్ల నమోదు (ఫారం-6), తొలగింపు (ఫారం-7) సమయంలో పూర్తి నిబంధనలు పాటించాలి. అలా చేయని పక్షంలో వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది.

https://electoralsearch.eci.gov.in సైట్ లోకి వెళ్లి, మీ VOTER ID (EPIC No) మరియు స్టేట్ Name ఎంటర్ చేసి మీ ఓటు వివరాలు అనగా అసెంబ్లీ constituency పేరు, బూత్ నంబర్, ఓటు సీరియల్ నెంబర్, బూత్ లెవెల్ ఆఫీసర్ పేరు, అతని ఫోన్ నెంబర్ etc. చూసుకోవచ్చు

వివరాలు స్క్రీన్ షాట్ తీసుకుని మీ దగ్గర పెట్టుకుని ఒకవేళ మీ ఓటు అక్రమంగా తొలగిస్తే సంబంధిత అధికారుల పై వెంటనే ఫిర్యాదు చేయవచ్చు.

బిజెపి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం ప్రోగ్రామ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం ఏపీలో కూడా అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరూ సైనికుడుల పనిచేయాలని మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ సూచించారు. ప్రధాన మోడీ రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమ పథకాలో మోడీ ఇచ్చిన నిధులను ప్రజలకు వివరించాలని కోరారు. అనకాపల్లి అసెంబ్లీలో ఉన్న ప్రధాన నాయకులుతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి ఓటర్లకు దగ్గర అవడంలో భాగంగా పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు పల్లెకి పోదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయలన్నారు. గ్రామాలకు వెళ్లి ప్రజలతో ఉంటూ మోడీ చేసిన పనులను వివరించి ఆకట్టుకోవాలన్నారు. రాష్ట్రంలో తప్పక అధికారములోకి వస్తామని చెప్పారు

జిల్లా అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వర రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ సత్యనారాయణ, పానగంటి అప్పారావు, పార్లమెంట్ కన్వీనర్ వర్మ, ప్రధాన కార్యదర్శి పట్టాభి ప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ బొద్దెడ నాగేశ్వర రావు, మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్, మండల అధ్యక్షులు తాతా రావు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

"కారుబాట"గా మారిన "కాలిబాట"

కేవలం 23 రోజుల వ్యవధిలో గిరి గ్రామాలకు చదునైన మార్గం ఏర్పాటు

దేవరాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని చింతలపూడి గిరిజన పంచాయతీలో గిరిజన ప్రాంతంలో మరోసారి డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు పర్యటన చేశారు. సమ్మెద నుండి సుమారు 5 కిలోమీటర్ల మేర దూరంలో ఉన్న బోడిగరువు, నేరెళ్ళపూడి వరకు గతంలో కాలిబాటన గిరిజనులు తమ రాకపోకలు సాగించేవారు. గతంలో ఈ మార్గం గుండా మంత్రి పర్యటించినప్పుడు కాలినడకన ఆయా ప్రాంతాలకు చేరుకుని పరిస్థితులను పర్యవేక్షించి అభ్యయనం చేసుకుని 2 కోట్ల రూపాయల నిధులతో కొత్త రోడ్డుకు శంఖుస్థాపన చేసారు. కేవలం 23 రోజుల కాల వ్యవధిలోనే ఆ రోడ్డు పూర్తి చేసి నేడు అదే మార్గం గుండా తన కారులో , వాహనశ్రేణితో 5 కిలోమీటర్ల ప్రయాణం చేసి మేరబోడిగరువు నేరెళ్ళపూడి గ్రామాలకు చేరుకొని గ్రామ ప్రజలను మరోసారి పలకరించారు. రోడ్డు మార్గం ఏర్పడటంతో గిరిపుర ప్రజలు హర్షం వ్యక్తం చేసి మంత్రికి బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్రి సత్యం, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, నాయకులు ప్రజాప్రతినిధులు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

విజయనగరం: పది, ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణ గురించి వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్ ఆడిటోరి యంలో సోమవారం సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, మార్చి 1 నుంచి ఇంటర్ మీడియట్ పరీక్షలు, 18 నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇంటర్ ఓకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు ఈ రోజునుంచే ప్రారంభం అయ్యాయని, ఇకనుంచి వరుసగా పరీక్షలు జరుగుతాయని చెప్పారు. పదోతరగతి పరీక్షలకు సుమారు 27,277 మంది హాజరవుతారని, వీరికోసం జిల్లా వ్యాప్తంగా 129 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పరీక్షల నిర్వహణకు సుమారు 1600 మంది ఇన్విజిలేటర్లు, 9 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఇంటర్ పరీక్షల కోసం సుమారు 45,000 మంది హాజరు కానున్నారని, 94 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

పరీక్షల్లో మాస్ కాపీయింగ్ జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలవద్ద 144 సెక్షన్‌ను అమలు చేయాలని, చుట్టుప్రక్కల జెరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్లను మూసి వేయాలని ఆదేశించారు. విద్యార్థులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలన్నారు. రాసున్న వేసవి దృష్టిలో పెట్టుకొని కేంద్రాలవద్ద వైద్య బృందాలను, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పరీక్షా పత్రాలను ఉంచే స్ట్రాంగురూములవద్ద, రూట్లలో, పరీక్షా కేంద్రాలవద్ద తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే విధంగా ఆర్‌టిసి బస్సుల వేళలను సవరించాలన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏడు శాఖల అధికారులు సమన్వయంతో, ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఇఓ బి.లింగేశ్వరరెడ్డి, డివిఈఓ భీమశంకర్, ప్రాంతీయ ఇంటర్‌మీడియట్ అధికారి మజ్జి అదినారాయణ, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, ట్రాన్స్‌కో ఎస్ఇ లక్ష్మణరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జగదీష్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో రా కదలిరా సభకు తరలి వెళ్లిన తెదేపా శ్రేణులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మాడుగుల నియోజవర్గంలో కే కోటపాడు మండలం గొండుపాలెం గ్రామంలో రా కదిలి రా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు జరుగు బహిరంగ సభకు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో పార్లమెంట్ కార్యాలయం నుండి 10 బస్సులు 20 టాటా వ్యాన్‌లు 20 కార్లు మోటారు వాహనాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ వద్ద పార్టీ కార్యాలయం వద్ద పరిశీలకులుగా ఏర్పాటైన నెల్లిమర్ల నుండి ఇంచార్జ్ కొర్లోత్తు బంగారు రాజు ఫొల్గాని శ్రీనివాస తెదేపా నాయకులకు సంఘీభావంగా చేయి చేయి కలిపి చంద్రబాబు నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి తెలుగుదేశం వర్ధిల్లాలి అనే నినాదాల చేస్తూ వాహనాలలో గొండుపాలెం కు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవీ నారాయణరావు ప్రధాన కార్యదర్శి కొట్నా రామకృష్ణ పార్లమెంట్ కమిటీ సభ్యులు మల్ల గణేష్ కుప్పిలి జగన్ గోకివాడ లోవకృష్ణ విల్లూరి రమణబాబు గుర్రాల వాసు కోట్ని రాంబాబు సాలాపు నాయుడు దూలం ప్రసాద్ పాలిమేర నాయుడు బోను గణేష్ కోట్ని ఉమా కాయల ప్రసన్న లక్ష్మి కూరాకుల భారతి కోట్ని నాగమణి బుద్ధ శ్రీనివాసరావు బుద్ధ కాళీ కాండ్రేగుల సత్యనారాయణ కాండ్రేగుల శంకర్ బాబు బుద్ధ ఈశ్వరరావు బుద్ధ లక్ష్మి అప్పారావు కరి నాయుడు వానపల్లి కోటేశ్వరరావు షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బాలికా దినోత్సవ పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం: జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా, విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, పక్కత్వం, డ్రాయింగ్ పోటీల విజేతలకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, బహుమతి ప్రదానం చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ పోటీల్లో ఒక్కో విభాగంలో ప్రథమ బహుమతి క్రింద రూ.5వేలు, ద్వితీయ బహుమతికి రూ.3వేలు, తృతీయ బహుమతి క్రింద రూ.2వేలను అందజేశారు. వ్యాసరచన పోటీలో వై.యశ్వంత్ (జెడ్‌పిహెచ్‌ఎస్, కెల్ల, గుర్ల మండలం), వై.ప్రణతి (జెడ్‌పిహెచ్‌ఎస్, కుమిలి, పూసపాటి రేగ), బి.మానస (ఎంజెపిబిసిడబ్ల్యూఆర్ఎస్, నెల్లిమర్ల) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. పక్కత్వ పోటీలో పి.సౌభాగ్య (జెడ్‌పిహెచ్‌ఎస్, నెల్లిమర్ల), పి.శేషచార్యులు (ఎపిఎంఎస్, మదనాపురం, గంట్యాడ మండలం), ఎం.కీర్తి (కెజిబివి, తెర్లాం) బహుమతులు గెలుచుకున్నారు. డ్రాయింగ్ పోటీలో బి.దుర్గాలక్ష్మి (ఎంజెపిబిసిడబ్ల్యూఆర్ఎస్, నెల్లిమర్ల), జ.నాని (జెడ్‌పిహెచ్‌ఎస్, పిఎస్ఆర్ పురం, గంట్యాడ), ఎ.హారిక (టిపిఎం హైస్కూల్, విజయనగరం) బహుమతులు గెలుచుకున్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, డిఇఓ బి.లింగేశ్వరరెడ్డి, డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

11న దళిత సింహా గర్జన

కాంగ్రెస్ మాజీ ఎం.పి.హర్ష కుమార్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాజమండ్రి వేమగిరిలో ఈ నెల 11న జరగనున్న సింహగర్జన భారీ బహిరంగ సభ విజయ వంతం చేయాలని కాంగ్రెస్ మాజీ ఎం.పి. జి వి హర్ష కుమార్ కోరారు. డాబాగార్డెన్స్ వి జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుల పథకాలు రద్దు పట్ల దళిత జాతి ఆగ్రహంగా వుంది. తమ మనోభావాలు వెల్లడి గాను ఈనెల 11న రాజమండ్రి లో దళిత సింహా గర్జన తల పెట్టాము. రాష్ట్రంలో దళితులు రెండో స్థాయి పౌరులుగా వుంటున్నారు. రాష్ట్రంలో 23 దళిత పథకాలు రద్దు చేశారు. విద్యకు పెద్ద పీట ఇంగ్లీష్ మీడియం అమలు అని గొప్పలు చెబుతున్నారు. అమ్మ వొడి కి తూట్లు పొడిచి, ఇంటికి ఒక్కరికే అమ్మ ఒడి ఇవ్వడం అన్యాయం. నవరత్నాలు కి రాష్ట్ర బడ్జెట్ నిధులు మంజూరు చేస్తారు. కానీ, అమ్మ ఒడికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తున్నారు.

గత కాంగ్రెస్ టిడిపి ప్రభుత్వాలు అమలు చేసిన ఉపకార వేతనాలు వైసీపీ ప్రభుత్వం వచ్చాక కోతలు పెట్టారు. ఇప్పుడు ప్రైవేట్ ఏ జి విద్యార్థులకు ఫీజులు ఇవ్వడం లేదు. ఐదు మెడికల్ కాలేజ లలో 150 సీట్లు వంతున వుంటే రిజర్వేషన్ లేకుండా బీసీ ఎస్సీ ఎస్టీలకు అన్యాయం చేస్తున్నారు. దళితులను మోసం చేసిన జగన్ ఎన్నికల్లో ఓటమి ఖాయం అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడం లేదు.

ఎస్ ఎఫ్ డి సీ ద్వారా కార్ల రుణాలు, భూమి కొనుగోలు, విదేశీ విద్య అమలు చేయడం లేదు. రాష్ట్రంలో అట్రా సిటీ కేసులు పెరిగిపోయాయి. డాక్టర్ సుధాకర్ మానసిక హత్య, కిరణ్ కుమార్ లాకప్ డెత్ శిరోముండనం ఘటనలు ప్రజలు మర్చి పోరు అని అన్నారు. రాష్ట్రంలో వై పీ సుబ్బా, విజయ సాయి రెడ్డి, నజ్జల రామ కృష్ణా రెడ్డి, పెత్తందారులు అన్నారు. మంత్రులకు అధికారం లేదు అని ఎద్దేవా చేశారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు తో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో దళితులు జగన్ తో లేరు అని ఆయన స్పష్టం చేశారు.

మీడియా సమావేశంలో మాల మహానాడు , దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్రేటి పెంటా రావు ప్రొఫెసర్ జాన్, సత్యవాణి, వసంత అప్పారావు, ఎస్. అంతోని, పాల్గొన్నారు.

పార్వతీపురం టౌన్ రైల్వే స్టేషన్ కు అనుసంధానంగా అండర్ బ్రిజ్ ఏర్పాటు చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం కొత్తవలస రైల్వే స్టేషన్ కు అనుసంధానంగా అండర్ బ్రిజ్ లేదా పాస్ వే నిర్మాణం కొరకు అరకు పార్లమెంట్ సభ్యులు శ్రీమతి.గొడ్డేటి మాధవి గారిని, డి.ఆర్.యం.నరవ ప్రసాద్ ని, సీనియర్ డివిజనల్ ఇంజినీర్ శ్రీ.మీనా ని కలిసి పార్వతీపురం కొత్తవలస ప్రతినిధులు తో కలిసి వినతి పత్రం అందజేసిన ఏ.ఏ. టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్. ఏ.ఏ. టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ పర్యటనలో భాగముగా నేడు విశాఖపట్నంలోగొడ్డేటి మాధవిని క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకముగా కలిసి వివరించడం జరిగింది.అనంతరం పార్వతీపురం టౌన్ స్థానిక కొత్తవలస సమీపములో ఉన్న రైల్వే లైన్ లో స్కూల్ పిల్లలు,పెద్దలు వెళ్ళుటకు ముఖ్యంగా ఆ ప్రాంతంలో అంతిమ సంస్కారాలు చేయుటకు బరియల్ గ్రౌండ్ కు వెళ్ళుటకు సుమారుగా 9 గ్రామాల రాకపోకలకు కొత్తవలస ప్రాంతం ప్రజలు కు మేలు జరిగే విధముగా అండర్ పాస్ వే నిర్మాణం జరిగే విధముగా పరిపాలన అనుమతులు ఇవ్వాలని కోరడం జరిగింది.టిడ్కో ఛైర్మన్ వినతి పై పార్లమెంట్ సభ్యులు సానుకూలంగా స్పందించి వెనువెంటనే సంభందిత రైల్వే అధికారులకు సమస్య పరిష్కారం కోసం లిఖిత పూర్వక ఆదేశాలు ఇవ్వడం జరిగింది.అనంతరం డి.ఆర్.యం.నరవ ప్రసాద్ ని, సీనియర్ డివిజనల్ ఇంజినీర్ మీనా ని కలిసి వారికి ఈ సమస్యను గురుంచి ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో అధికారులకు వివరించడం జరిగింది.ఛైర్మన్ వివరించిన సమస్య పై సానుకూలంగా స్పందించి విజయరామ రాజు కాలనీ కొత్తవలస నుండి బెలగాం రైల్వే గేట్ వరకు 60 అడుగుల రోడ్ నిర్మాణానికి మధ్యలో అండర్ పాస్ నిర్మాణం తక్షణం చేపట్టుకు మరియు కొత్తవలస విజయరామరాజు కాలనీ నుండి సత్యనారాయణ స్వామి టెంపుల్ వైపు మరో ఉండరు పాస్ లేదా పుట్ ఓవర్ బ్రిజ్ నిర్మాణానికి అధికారులు బృందాన్ని పంపించి సర్వే జరిపిస్తామని లోపలకు ప్రయాణించేందుకు అవసరమైన అండర్ పాస్ బ్రిజ్ నిర్మాణం పై సాధ్యా సాధ్యాలు పరిశీలిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమములో దేవకోట శంకర్ రావు, భోపువిల్లి శేఖర్,పాత్రుని దినేష్ దివిలి ఉమా మహేశ్వర రావు మొదలగు పాల్గొన్నారు.

జెకెసికి 185 వినతులు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 185 వినతులు అందాయి. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు,ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి. విష్ణు చరణ్, కె.ఆర్.సి.సి డిప్యూటీ కలెక్టరు జి కేశవనాయుడు లతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి వచ్చే వినతులను సత్వరమే,శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని, అధికారులు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో ప్రజల పలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 185 అర్జీలు అందజేశారు.

సీతంపేట మండలం కొండచోర్లంగి నుండి జోగివలస గ్రామం వరకు రోడ్డు లేకపోవడం వల్ల మేము పండించే పంటలు మార్కెట్ కు తరలించాలన్న, అత్యవసర సమయంలో వాహనాలు గ్రామము వరకు రాకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, కొండచోర్లంగి నుండి జోగివలస గ్రామం వరకు సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎస్. ప్రవీణ్ కుమార్ అర్జీ అందజేశారు.

గరుగుబిల్లి మండలం శ్వేవ గ్రామంలో ఉన్న సర్వేనెంబర్ 216 కొండ పోరంబోకు భూమిని 10 మంది రైతులు సాగు చేసుకుంటూ జీవనం జీవిస్తున్నామని, ఆ భూమికి డి పట్టా మంజూరు చేయాలని పి. శ్రీనివాస్ రావు , ఇతరులు వినతి పత్రం సమర్పించారు.

మక్కువ మండలం బాలగుడబ గ్రామంలో సర్వేనెంబర్ 157 డోర్ నెంబర్ 2-31 వారసత్వంగా వచ్చిన స్థలాన్ని వేరేవారు ఆక్రమణ చేసి వారి పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఆక్రమంగా చేయించుకున్న రిజిస్ట్రేషన్ ని రద్దు చేయాలని ఎ.శంకర రావు దరఖాస్తు అందజేశారు.

గరుగుబిల్లి మండలం దత్తివలస గ్రామానికి చెందిన టి. జనార్దన రావు భూములు విభజన లో భాగంగా నా సోదరులకు రిజిస్ట్రేషన్ చేయవలసి ఉన్నదని, ఆ భూములకు సర్వే నంబర్లు అవసరమైనందున మా భూమి కి సర్వే నంబర్లు ఇప్పించి అన్నెన్లో మా భూములను సమాదు చేయవలసిందిగా కోరారు. పార్వతీపురం పట్టణానికి చెందిన టి.ప్రవీణ్ కుమార్ డోర్ నెంబర్ 19-158 రేకు ఇంటిని నిర్మించుకొని సుమారు 15 సంవత్సరాల నుండి నా కుటుంబముతో నివాసముంటున్నాను. నా ఇంటికి సంబంధించిన పొజిషన్ సర్టిఫికెట్ ను మంజూరు చేయవలసిందిగా కోరారు.

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, ప్రతి నెల 5వ తేదీ లోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు రూ.20/- లకు పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఏపీ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సంఘం అధ్యక్షులు జి.పరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి దయా. రమాదేవి, ఇతరులు దరఖాస్తు అందజేశారు.లిసాలూరు మండలం బుట్టిగానివలస గ్రామానికి చెందిన ఎం.అప్పయ్య 35 కేజీల బియ్యం మరియు వృద్ధాప్యం పెన్షన్ ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కె.రాబర్ట్ పాల్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా:బాగాది జగన్నాథ రావు,ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ జిల్లా అధికారి ఓ.ప్రభాకర రావు,జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.శివ ప్రసాద్, జిల్లా రవాణా అధికారి సి.మల్లిఖార్జున రావు, బి.సి.వెల్ఫేర్ అధికారి ఎస్.కృష్ణ, జిల్లా మత్స్య శాఖ అధికారి జ. తిరుపతయ్య,జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి. డి రామచంద్ర రావు , జిల్లా పంచాయతీ అధికారి బి. సత్యనారాయణ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి జె.ఎల్.ఎన్.మూర్తి, జిల్లా విద్య శాఖాధికారి ఎన్.ప్రేమ కుమార్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, తదితరులు పాల్గొన్నారు.

9న డీ వార్మింగ్ డే విజయవంతం చేయాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఫిబ్రవరి 9న జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ ఆదేశించారు. విద్యార్థులందరికీ ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకే ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు అన్నారు. సోమ వారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పోస్టర్లను జిల్లా కలెక్టరు విడుదల చేసారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు మందుల పంపిణీకి జరగాలని ఆయన ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆయన సూచించారు. రక్త హీనత నివారణకు నులిపురుగులు నివారణ అవశ్యకత ఉందని గుర్తించాలన్నారు. నులిపురుగుల వలన రక్త హీనత, పోషకాలు లోపం, ఆకలి మందగించటం, నీరసం, అందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, వరేచనాలు, బరువు తగ్గడం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని ఆయన చెప్పారు. ఆల్ బెండజోల్ మాత్ర వేయడం ద్వారా రక్త హీనత నివారణ, పోషకాలు గ్రహించడం జరుగుతుందని తద్వారా ఏకాగ్రత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి విద్యార్థికి అందజేయాలని, 9వ తేదీన మాత్రలు తీసుకొని పిల్లలకు 10, 11 తేదీలలో విధిగా అందించాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా బగాది జగన్నాథ రావు మాట్లాడుతూ జిల్లాలో 84,426 మంది బాలురు, 88,465 మంది బాలికలు వెరసి 1,75,891 మంది బాలబాలికలు ఉన్నారని తెలిపారు. జిల్లాలో అంగన్వాడీలు మినహా 3750 విద్యా సంస్థలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఆల్ బెండజోల్ మాత్రలు ఇప్పటికే క్షేత్ర స్థాయిలో పంపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. 4 పండల మిల్లీ గ్రాముల మాత్రలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. 1 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల లోను, 6 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు పాఠశాలలు, కళాశాలలలో పంపిణీ జరుగుతుందని ఆయన వివరించారు. భోజనం అనంతరం మాత్రలు మింగించాలని ఆయన చెప్పారు. ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, మాత్రలు వేసిన అనంతరం ఎటువంటి అవారోగ్యం లక్షణం కనిపించిన వైద్య అధికారులను, వైద్య సిబ్బందిని సంప్రదించాలని ఆయన సూచించారు.ఏ మోతాదులో1 నుండి 2 సంవత్సరాల చిన్నారులకు "అర మాత్ర" గుండగా చేసి వేయించాలి.2 నుండి 19 సంవత్సరాల విద్యార్థులకు "ఒక మాత్ర" బాగా నమిలి మింగేటట్లు చేయాలి.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి జి కేశవ నాయుడు, ఆరోగ్య శ్రీ జిల్లా సమన్వయ అధికారి డా కొయ్యాన అప్పారావు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

శరీర ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం అంతే ముఖ్యం

రొటేరియన్ సుబ్బారావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సమాజంలో సాధికారత లక్ష్యంగా రోటరీ క్లబ్ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తుందని రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ డిస్ట్రిక్ట్-3020 అధ్యక్షులు రొటేరియన్ సుబ్బారావు రావూరి (దత్త) తెలియజేశారు. రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ డిస్ట్రిక్ట్ -3020 జిల్లా గవర్నర్ సుబ్బారావు రావూరి విశాఖలో ఆదివారం అధికారిక పర్యటన పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సామాజిక కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్దిపాలెం కాకతీయ ఫంక్షన్ హాల్ అంబికాస్ హోటల్ సమావేశ మందిరంలో రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ డిస్ట్రిక్ట్-3020 సారథ్యంలో చాటర్ నైట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన రోటరీ క్లబ్ అభాగ్యులకు, అనాధలకు సేవా కార్యక్రమాలు ద్వారా అండగా నిలుస్తుందన్నారు. సమాజానికి అవసరమైన సహాయాన్ని నిరంతరం అందిస్తుందన్నారు. ఏపీలో విజయవాడ నుండి విశాఖపట్నం వరకు ఉన్న 18 జిల్లాల్లో 80 రోటరీ క్లబ్బులో ఉన్న 5000 మంది సభ్యులు నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నారని తెలిపారు. ఈ ఏడాది మానసిక ఆరోగ్యం పై ఫోకస్ చేసినట్లు తెలిపారు. శరీర ఆరోగ్యం మానవుడికి ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమన్నారు. ఇటీవల కాలంలో మెంటల్ హెల్త్ కు సంబంధించిన అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారని , సమాజంలో మెదడుకు సంబంధించిన మానసిక వికలాంగులను, రోగులను వేరుగా చూడటం, ఆలోచించడం చేస్తున్నారని వీటికి పరిష్కారంగా రోటరీ క్లబ్ సామాజిక బాధ్యతతో అన్నిచోట్ల మెంటల్ హెల్త్ అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుందని తెలిపారు. రోటరీ క్లబ్ సేవ కార్యక్రమాల్లో భాగంగా బాలికల వెల్ఫేర్ హాస్టల్ కు 4వేల మేట్రస్ పరుపులు వితరణగా అందించడం జరిగిందన్నారు. రోటరీ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేసే విధంగా భవిష్యత్ కార్యక్రమాలు రూపొందిస్తున్నామని ఒక యూత్ వింగ్ రోటరీ క్లబ్స్ లో ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. పోలియో రహిత సమాజాన్ని నిర్మించడానికి రోటరీ క్లబ్ తన వంతు కృషి చేస్తుందని ఇందుకోసం 5లక్షల రూపాయలు క్లబ్ ద్వారా డొనేషన్ అందించినట్లు తెలిపారు. పోలియో, క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన కల్పించడానికి నిరంతరం కార్యక్రమాలు రోటరీ క్లబ్ ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు.

రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ డిస్ట్రిక్ట్ అధ్యక్షులు పి.నాగరాజు మాట్లాడుతూ రోటరీ క్లబ్ గవర్నర్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మధురవాడ గోసాలను సందర్శించి పశువులకు పశుగ్రాసం, బెల్లం, తవుడు అందించామన్నారు. అదేవిధంగా మధురవాడ గంభీరంలో స్నేహ సంస్థ ఏజ్ కేర్ ఫౌండేషన్ నిర్మిస్తున్న ఆస్పత్రి నిర్మాణానికి ఆర్థిక సహాయము అందిస్తున్నామన్నారు. మానసిక వికలాంగులకు సేవలు అందిస్తున్న లెజెన్స్ హిల్ పే స్కూల్ ప్రతి నెల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, కొంతమంది మానసిక వికలాంగ విద్యార్థులను దత్తత తీసుకున్నామన్నారు. వారి జీవనోపాధికి సహాయం అందిస్తున్నామన్నారు. అయ్యా ఫౌండేషన్ అనాధ బాల బాలికలకు నిత్యవసర వస్తువులు అందించడం జరిగిందన్నారు. భారత్ నిధి ఫౌండేషన్ సీఎస్ స్టూడెంట్సు, నిత్యవసర వస్తువులు ప్రతినెల పంపిణీ చేస్తున్నామన్నారు. రోటరీ పోలియో ఫండ్ 5 లక్షలు ఆర్థిక సహాయం రోటరీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ అందించమన్నారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా ప్రతినెల గ్రామీణ, ఏజెన్సీ, ముంరికివాడలలో మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు విరివిగా నిర్వహిస్తున్నామన్నారు. రోటరీ గవర్నర్ సుబ్బారావు రావూరి చేతుల మీదుగా ఈ సందర్భంగా వికలాంగులకు, రోగులకు 400 వీల్ చైర్స్ ను రోటరీ క్లబ్ ప్రతినిధులు పంపిణీ చేశారు. పేదలకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ గ్రేటర్ విశాఖ డిస్ట్రిక్ట్-3020 అసిస్టెంట్ గవర్నర్ బి. బ్రహ్మానందం, కార్యదర్శి బి.శంకర్రావు, కోశాధికారి పి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జన విజ్ఞాన వేదిక యొక్క ఆశయాలకు, భావాలకు, లక్ష్యాలకు ఆకర్షితులై 25 మంది చేరిక

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లా, కాకినాడ సిటీ నుంది 25 మంది సభ్యులు కొత్తగా జన విజ్ఞాన వేదిక యొక్క ఆశయాలకు, భావాలకు, లక్ష్యాలకు ఆకర్షితులై ఆ సంస్థలో కొత్తగా సభ్యత్వం స్వీకరించారు.

ఈ తరుణంలో గౌరవనీయులు జాతీయ జన విజ్ఞాన వేదిక సంస్థ వ్యవస్థాపకులు మరియు సామాన్య ప్రజల యొక్క నిత్య ఆరోగ్యాన్ని ఆకాంక్షించే డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి గారిని సభ్యులు కొంతమంది విజయవాడలోని తమ ఆఫీసు నందు గౌరవపూర్వకంగా కలవడం జరిగింది.

ఈ సంతోషకర సమయంలో డాక్టర్ గారు మాట్లాడుతూ పలువురు సభ్యులు తమ సంస్థ యొక్క భావజాలాన్ని అంగీకరించి హేతుబద్ధంగా సమాజంలో వ్యవహరించాలి అనుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. తాను రచించిన ప్రజా ఆరోగ్యం, ప్రధమ చికిత్స, ప్రజల ఆరోగ్యం ప్రజల చేతుల్లోనే,ఆహారం- ఆరోగ్యం... వంటి అనేక పుస్తకాలు ప్రజల సమస్యలకు కేవలం శారీరక ఆరోగ్యం కాపాడుకోవడం కోసమే కాకుండా! "శారీరిక, మానసిక, సాంఘిక విషయాలలో స్థిరంగా ఉండటమే నిజమైన ఆరోగ్యం" అనే ప్రపంచ ఆరోగ్య సంస్థ(WHO) యొక్క 'ఆరోగ్య' నిర్వచనాన్ని అక్షరాల ప్రజలకు మరియు ముఖ్యంగా యువతరానికి అర్థమయ్యేలా చేసి వారి నిండు జీవితాలలో ఎటువంటి అవస్థతులు శారీరకంగానే కాకుండా వారి వ్యక్తిగత జీవితాలలో కూడా రాకుండా సరైన నిర్ణయం సరైన సమయంలో ఎలా తీసుకోవాలో దుర్యోధనసనాలు, బానిసత్వం, పనిపట్ల నిరాశక్తి, ఒత్తిడిని అధిగమించి కోరుకున్న లక్ష్యాలను సాధించడం ఎలా. వంటి అనేక సమస్యలపై సరైన అవగాహనను కల్పించాలనే దృఢ నిశ్చయంతో సభ్యులు అందరూ ముందుగా ఈ విషయాలపై అవగాహన తెచ్చుకుని ఆ తరువాత మిగిలిన వారికి కూడా అవగాహనను కల్పించాలని సూచించారు. సభ్యులకు ఎదురయ్యే ఎటువంటి సంస్థాగత సమస్యలైన తమ దృష్టికి తీసుకువస్తే వాటిని సరైన రీతిలో ఎలా పరిష్కరించుకోవాలో వారికి ఉండే అనుమానాలను తీర్చడానికి, ఎప్పటికప్పుడు కొత్త, కొత్త విషయాలపై అవగాహన కల్పించడానికి ఒకరోజు తానే స్వయంగా కాకినాడకు వచ్చి సభ్యులకు అవగాహనను మరియు తర్ఫీదును ఇస్తాను అని చెప్పడమే కాకుండా వచ్చే నెల 3/3/2024 ఆదివారం కాకినాడకు రావడానికి కూడా సమయాన్ని కేటాయించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ సభ్యులు కొమ్మన తాతారావు, పి.వి సత్యమూర్తి, ఎస్. ధర్మారావు లు పాల్గొన్నారు డాక్టర్ బ్రహ్మారెడ్డి గారిని వారితోపాటు విజయవాడ జన విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి జంపా అరుణను దుస్సాలువతో సత్కరించి వారి గౌరవం తెలియజేశారు.

ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ గారు తమ పట్ల చాలా సానుకూలంగా స్పందించి వారి యొక్క అమూల్య సమయాన్ని కేటాయించడం తమకు చాలా ఆనందాన్ని మరియు ఆశ్చర్యాన్ని కలిగించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమాజంలో బాధ్యతాయుత వృత్తులలో ఉన్న డాక్టర్లు, టీచర్లు, లాయర్లు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలోని ఉద్యోగులు వంటి పలు వృత్తుల వారు మార్పును కోసం నడుము కట్టి ప్రయత్నిస్తే మనం ఆశించే మార్పును మరీ ముఖ్యంగా విద్యార్థుల నుండి అతి తొందరగా తీసుకువచ్చి అనతి కాలంలోనే సమాజంలో ఆరోగ్యకరమైన పరిణామాలను మనం చూడగలం అనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

వైయస్సార్ ఆసరాతోనే మహిళాభివృద్ధి సాధ్యం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ ఆసరా పథకం తోనే మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె ఎం.వి.పి కొలనీ ఎ.ఎస్.ఆర్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వైయస్సార్ ఆసరా కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణ, తూర్పు నియోకవర్గం కార్పొరేటర్, యు.సి.డి సిబ్బంది తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆనాటి పాదయాత్రలో ఇచ్చిన హామి మేరకు నవరత్నాల అమలులో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పేదరిక నిర్మూలనకు మహిళ ఆర్థిక అభివృద్ధితోనే సాధ్యమని నమ్మి వైయస్సార్ ఆసరా పథకాన్ని సెప్టెంబర్ 2020 న ప్రారంభించారని తెలిపారు. ఈ పథకం అమల ద్వారా ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తున్న నిరుపేద మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు సహాయపడుతుందన్నారు. 2, 3 జోన్లల పరిధిలో 2760 ఎస్.హెచ్.జి గ్రూపులలో 28103 మంది సభ్యులకు 15.39 కోట్ల రూపాయలు నేడు వైయస్సార్ ఆసరా నాలుగో విడత కింద అందించడం జరిగిందని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి మరెన్నో పథకాలు తీసుకువచ్చి మహిళలకు ఆసరాగా నిలిచేందుకు ముందు ఉంటారని తెలిపారు.

అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో తూర్పు నియోజక ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని వాటిలో ముఖ్యంగా పేదరిక నిర్మూలన కొరకు స్వయం సహాయక సంఘ సభ్యులకు వైయస్సార్ ఆసరా కింద 2, 3 జోన్ లలో ఇప్పటి వరకు 4 విడతల మొత్తం 61.00 కోట్ల రూపాయలు అందించారని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని మంచి పథకాలు అమలు చేసి పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్సీపి నాయకులు, జీవీఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పాపు నాయుడు, జీవీఎంసీ యూసీడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఈ, బీటెక్ నిరుద్యోగ యువతకు 6నెలలు ఉచిత శిక్షణ

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ అండ్ ఎంట్రప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్,జల్లా గ్రామీనాభివృద్ధి సంస్థ సంయుక్తంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన పథకం ద్వారా ఎమ్ ఎస్ ఎమ్ ఈ నైపుణ్య కళాశాల నందు బి ఈ, బీటెక్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ ఇంజనిరింగ్ లో ఉత్తీర్ణులైన 21 నుంచి 27 సంవత్సరాల నిరుద్యోగ యువతకు ఎంబెడెడ్ ఫుల్ స్టాక్ ఐ ఓ టి,డిజైనర్ మెకానికల్ తో పాటుగా సి ఎన్ సి ప్రోగ్రామింగ్ కోర్సులో 6 నెలల పాటు ఉచిత శిక్షణ , వసతి ఇవ్వనున్నట్లు ఏరితో పాటుగా పదవ తరగతి,ఇంటర్, ఐటీఐ, డిప్లొమా అర్హత కల్గిన వారికి కూడా అనకాపల్లి, విశాఖపట్నం నందు శిక్షణా కేంద్రాలలో ఉచిత శిక్షణ,భోజన వసతితో పాటుగా ఉద్యోగం కూడా కల్పిస్తున్నారని అర్హత,ఆసక్తి కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణ నిరుద్యోగ అభ్యర్థులు రాంబిల్లి ఎమ్ ఎమ్ ఎస్ కార్యాలయంలో నేడు 10 గంటలకు హాజరుకావాలని రాంబిల్లి వెలుగు విభాగ ఎ పి ఎమ్ పద్మ కోరారు.

విమ్స్ ఆస్పత్రిలో సేవలు సూపర్

అద్భుతమైన వాతావరణంలో రోగులకు వైద్యం
కితాబు ఇచ్చిన ఎన్ ఏ బి హెచ్ కమిటీ సభ్యులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు అందిస్తున్న సేవలు చాలా బాగున్నాయని నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ (ఎన్ ఏ బి హెచ్) సభ్యులు ఎస్కే సమీం, వి ఎన్ చిదంబర కితాబు ఇచ్చారు. సోమవారం విమ్స్ ఆస్పత్రిలో ఎన్ఏబీహెచ్ నిమిత్తం తొలి సందర్శనకు కమిటీ సభ్యులు విచ్చేశారు. ఆస్పత్రి మొత్తం కలియతిరిగి రోగులకు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు సంబంధించిన రికార్డ్స్, మందులుకు సంబంధించిన రికార్డ్స్ సరిగ్గా నమోదు చేస్తున్నారో లేదో అని పరిశీలించారు. అలాగే బాత్రూంలు నిర్వహణ, మంచినీటి సౌకర్యంల పై సంతృప్తిని వ్యక్తం చేశారు. అత్యవసర సమయంలో తీసుకోవలసిన చర్యలు గురించి సైన్ బోర్డ్ ఆసుపత్రి లో ప్రతి చోట ఏర్పాటు చేయడంతో అభినందించారు. ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి మంచి వాతావరణంలో నెలకొల్పి రోగులకు అద్భుతమైన వైద్యం అందిస్తున్నారన్నారు. ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మంచి వైద్యం అందించడం కోసం ఆసుపత్రి నిర్వహించే తీరు అద్భుతంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు మాట్లాడుతూ ఎన్ ఏ బి హెచ్ కోసం ఆస్పత్రి సిబ్బంది ఎంతో శ్రమించారన్నారు. మొదటి సందర్శనలోనే కమిటీ సభ్యుల నుంచి కితాబు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు, దీనికోసం శ్రమించిన వైద్యులను, సిబ్బందిని ఆయన అభినందించారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

పరమ గురువుల దివ్యాశీస్సులతో

శ్రీరామ షడక్షరపూర్వక హనుద్వైభవ మహాయాగం

మరియు

హనుమద్వైభవ ప్రవచనములు

సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి

"బ్రహ్మ శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారిచే

ఎబిసి పార్క్ (శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన), సెక్టార్-6, ఎం.వి.పి.కాలనీ, విశాఖపట్టణం నందు

తేదీ: 8-2-24 నుండి 14-2-24 వరకు

ప్రతిరోజు సాయంత్రం గం॥6.30 నుండి గం॥8.30 వరకు

"హనుమద్వైభవ ప్రవచనములు" (హనుమాన్ చాలీసా వ్యాఖ్యానంతో) నిర్వహించబడును

ప్రతి రోజు సాయంకాలం గం॥5.30 నుండి 6.15 వరకు "సాంస్కృతిక కార్యక్రమములు" జరుగును

సాంస్కృతిక కార్యక్రమములు

8-2-24 శ్రీమతి రత్నమాల బృందంచే "అన్నమాచార్య కీర్తనలు"
9-2-24 శ్రీమతి మానం లక్ష్మి బృందంచే "కోలాటం"
(శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ విరచిత హనుమదీర్తనలు)
10-2-24 శ్రీమతి కొడుకుల కృష్ణవేణి బృందంచే "అన్నమాచార్య కీర్తనలు"
11-2-24 శ్రీ ఆకొండి వేంకటరావు బృందంచే "భక్తి సంగీతము"
12-2-24 శ్రీమతి కల్పన (మద్రాస్) చే "కూచిపూడి నృత్యం"
(శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ విరచిత హనుమదీర్తనలు)
13-2-24 శ్రీ దుర్గారావు చే "భక్తి సంగీతము"
(శ్రీ ఎం.ఎస్ రామారావు విరచిత "సుందరకాండ")
14-2-24 శ్రీ చైతన్య బ్రదర్స్ బృందంచే భక్తరామదాసు కీర్తనలు "భక్తి సంగీతము"

గమనిక : ప్రతి రోజు
ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు
విశేష పూజా కార్యక్రమములు నిర్వహింపబడును.
కార్యక్రమ వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టార్-6, ఎం.వి.పి.కోలనీ, విశాఖపట్టణం.

వివరాలకు : శ్రీమతి అరుణ గాయత్రి
సెల్ : 9160885953

ఇట్లు
శ్రీ డి.శ్రీనివాస్
శ్రీ వి.వి.ఆదినారాయణ మూర్తి
ఆహ్వాన సంఘం

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676